




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

సోమవారం 25 ఆగస్టు 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8




# మన మేధస్సు.. మన కోసం!

## ఆసియా-పసిఫిక్ బయో డిజైన్ సదస్సులో రేవంత్



- సొంత మనుషులకు సాయపడేలా వాడుకోవాలి
- పరిశోధనలకు అవసరమైన చారిత్రక డాటా అందిస్తాం
- విద్యాసంస్థలతో పరిశోధకులను అనుసంధానం చేస్తాం
- రాష్ట్రం నుంచి ఆవిష్కరణలకు ఇది సరైన సమయం

హైదరాబాద్

"మన మేధావులు ఎన్నో ఏళ్లుగా ఇతర దేశాల సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నారు. ఇప్పుడు మన సొంత మనుషులకు సహాయపడేలా మన మేధస్సును వినియోగించాల్సిన సమయం ఆసన్నమైంది" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వారికి అవసరమైన పూర్తి మద్దతును తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు. డాటా గోప్యత చట్టాలకు లోబడి పరిశోధనలకు అవసరమైన చారిత్రక డాటాను కూడా పంచుకుంటామని తెలిపారు. విద్యాసంస్థలతో పరిశోధకులను అనుసంధానించడంతోపాటు - మిగతా2లో



## మొదటిసారి రుణం తీసుకునేవారికి కనీస సిబిల్ స్కోర్ అక్కర్లేదు

- రుణ దరఖాస్తులకు కనీస క్రెడిట్ స్కోర్‌ను ఆర్బీఐ సూచించలేదు
- కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి
- క్రెడిట్ చరిత్ర, గత చెల్లింపుల చరిత్ర, చెల్లింపుల్లో జాప్యం, రుణాల సెటిల్‌మెంట్ వంటివి ఉంటాయి.
- కేవలం క్రెడిట్ చరిత్ర లేదన్న కారణంతో మొదటిసారి రుణం తీసుకునే వారి రుణ దరఖాస్తును బ్యాంకులు తిరస్కరించరాదు

# బై ఎలక్షన్లతో కాంగ్రెస్‌కు బైబై



- పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్లీ గెలవాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ముందా?
- 20 నెలల్లోనే ప్రభుత్వం రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేసింది
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు

మియాపూర్

రాష్ట్రంలో త్వరలోనే అసెంబ్లీ ఉప ఎన్నికలు రానున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వానికి అవే బైబై ఎన్నికలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు దమ్ముంటే తమ పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో పోటీచేసి గెలవాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ముందా? అని సవాల్ విసిరారు. మియాపూర్ నరేన్ గార్డెన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం - మిగతా2లో



## బీసీ కోటాకు న్యాయమెలా?

- నేడు ఢిల్లీకి వెళ్లనున్న మంత్రుల కమిటీ
- జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో సంప్రదింపులు
- ప్రముఖ న్యాయకోవిదులు, నిపుణులతోనూ
- సీఎం రేవంత్ కూడా హాజరయ్యే అవకాశం!
- నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి.. రేపు బిహార్‌కు..
- రాహుల్ పాదయాత్రలో పాల్గొననున్న సీఎం



## ఓట్ల తారుమారుకు మోదీ యత్నం

- బిహార్లో జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) ద్వారా పేదల ఓట్లు దొంగిలించాలని ఆయన అనుకుంటున్నారు
- చిన్న పిల్లలు సైతం 'ఓట్ల దొంగా.. గద్దె దిగు' అంటున్నారని.. ఈసీ వారితో మాట్లాడాలని సూచించారు.



## 'ఓట్ల చోరీ' తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ ఉంది

- విపక్ష ప్రభుత్వాలను 30 రోజుల్లో కూల్చడమే బీజేపీ లక్ష్యం
- అందుకు 130వ రాజ్యాంగ సవరణ బిల్లు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపణలు
- ఈ బిల్లులు పౌరులు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి ఈడీ, సీబీఐ లాంటి సంస్థలకు అవకాశం కల్పిస్తాయి
- ఇది ప్రజాస్వామ్యంపై బుల్డోజర్ నడపడం లాంటిది'

5

## గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

- రాష్ట్ర వ్యాప్తంగా గణేశ్, దుర్గమాత మండపాలకు ఉచిత విద్యుత్
- మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- గణేశ్ మండపాల నిర్మాణ పనులు నిపుణులకు అప్పగించండి. కరెంట్ పనులు సొంతంగా చేయొద్దు.
- రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయొద్దు. ప్రజలకు అసౌకర్యం ఎట్టిపరిస్థితుల్లో కలిగించొద్దు



# సుధాకర్‌రెడ్డికి తుది వీడ్కోలు

- చంద్రబాబు, రేవంత్, వెంకయ్య సహా ప్రముఖుల నివాళి
- అధికార లాంఛనాలతో అంతిమ యాత్ర.. గాంధీ వైద్య కళాశాలకు భౌతిక కాయం అప్పగింత
- సుధాకర్‌రెడ్డి మృతి తీరని లోటు:సీఎం చంద్రబాబు



అమరావతి, మహానగర్

సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డికి ప్రభుత్వం అధికార లాంఛనాలతో తుది వీడ్కోలు పలికింది. గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రి నుంచి ఉదయం 10 గంటలకు హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌కు ఆయన భౌతిక కాయాన్ని తీసుకువచ్చారు. అక్కడ ప్రజలు, కార్యకర్తల సందర్శనార్థం ఉంచారు. రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సుధాకర్‌రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించారు. మధ్యాహ్నం 3 గంటలకు సురవరం - మిగతా2లో

## అంతరిక్షం నుంచి ఎంతో అందంగా భారత్



- హైదరాబాద్ సూర్యోదయాన్ని 16సార్లు చూశా
- యాక్సియం- 4 మిషన్ అనుభూతిని వివరించిన శుభాంశు శుక్లా
- "భారత వాయుసేనలో చేరిన కొత్తలో నేను సిగ్గరిని
- మాట్లాడాలన్నా సంకోచించే వాడిని. నా నిర్ణయాలపై నాకే సందేహాలు వస్తుండేవి

5

# సెప్టెంబరు 1 న రాయికల్ కు మంద కృష్ణ మాదిగ రాక

**జగిత్యాల జిల్లా ఆగస్టు24 అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు దివ్యాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనికి ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు దమాల గంగారాం మాదిగ హాజరై మాట్లాడుతూ పెన్షన్ దారులకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షన్ పెంచుతానని పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల గడుస్తున్న ఇచ్చిన హామీ పెన్షన్లు పెంచకుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన ను విజయవంతం చేయడంలో భాగంగా సెప్టెంబర్ 1న రాయికల్ మండల కేంద్రంలో వికలాంగుల మహా గర్జన సన్నాహ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం తెలిపారు. పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్, జిల్లా కార్యదర్శి మీసాల సాయిలు. సీనియర్ నాయకులు పాలెపు బాలరాజు, రాయికల్ మండల్ దివ్యంగుల అధ్యక్షులు సామల్ల ప్రసాద్, ఉపాధ్యక్షులు పసుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి చెంగలి మహేష్ సభ్యులు పల్లికొండ సుధాకర్, లొకిని గంగారాం, రాజేందర్, రాజు, పద్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్‌లో సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి:** జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 24.దలింగాపూర్ గ్రామంలో 25-08-2025 (సోమవారం) ఉదయం 9:00 గంటల నుండి గవర్నమెంట్ స్కూల్ ప్రాంగణంలో సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. ఈ వైద్య శిబిరంలో గ్రామస్థులకు సీజనల్ వ్యాధులు, జ్వరం, రక్తపోటు (బీపీ), షుగర్ మరియు ఇతర సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా అందించబడతాయి. కావున లింగాపూర్ గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-1 జిఎం లలితకుమార్ కోరారు.

## జూబ్లీహిల్స్ హైదరాబాద్ ఉప ఎన్నిక ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి కోటగిరి** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా షేక్ పెట్ పరిధిలోని 22 బూతులకిమాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ఇంచార్జి యివ్వడడం జరిగింది, దానిలో భాగంగా ఆదివారం ప్రచారంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్, రాష్ట్ర గిరిజన విభాగ ఉపాధ్యక్షలు ప్రతాప్ సింగ్ రాథోడ్ , మండల అధ్యక్షులు నందు పటేల్ , తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ కమ్మ సత్యనారాయణగా మాజీ సొసైటీ చైర్మన్ మైలారం భాస్కర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

## ఎంబీఏ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 24** ఖమ్మందరిపల్లి అనంత రాములు ఎంబీఏ కళాశాలలో ఎంబీఏ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కిరణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసెట్ 2025 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ నెల 25న ప్రారంభమయ్యే వెబ్ ఆప్షన్స్‌లో కళాశాల కోడ్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 96420 96424, 88866 67138 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# గోదావరిఖనిలో రెడ్ రన్ పోటీలు విద్యార్థినులకు అవార్డులు

ఎయిడ్స్ అవగాహనపై కౌన్సిలర్ శంకర్ పిలుపు

ఎయిడ్స్ అంటువ్యాధి కాదు: డా. కిరణ్మయి

**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి:** ప్రతినిధి నాగండ్ల రవికుమార్, ఆగస్టు 24. తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బాలికలకు రెడ్ రన్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో వైశాలి, రాజాంజలి, జ్యోతి విద్యార్థినులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ కట్కూరి శంకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన పెంపొందించుకోవాలని, తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని పిలుపునిచ్చారు. వైఆర్‌జిటిఐ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ పై అనేక ఎన్జీవోలు కృషి చేస్తున్నాయని, సమాజంలో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ




డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ డా. కిరణ్మయి మాట్లాడుతూ, ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి మాత్రమేనని విద్యార్థులకు వివరించారు. ప్రతి సంవత్సరం కళాశాల ఆధ్వర్యంలో పలు సమాజహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు, డా. సుబ్బారావు, డా. శారద, శ్రీదేవి, సవిత, ఉషారాణి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డికి సిపిఐ నాయకుల ఘన నివాళులు

**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి:** జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 24. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ, కమ్యూనిస్టు దిగ్గజం కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహానికి సిపిఐ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, ఏఐవైఎఫ్ అధ్యక్షులు-కార్యదర్శులు ఆరేపల్లి మానస్ కుమార్, మార్కపురి సూర్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ తదితరులు సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుంబవన్లో ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడిన నాయకులు, విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో అడుగుపెట్టిన సుధాకర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ పట్టణ శాఖ కార్యదర్శిగా ప్రారంభించి జాతీయ కమిటీల వరకు ఎదిగారని గుర్తు చేశారు. అనంతరం సిపిఐ కర్నూలు జిల్లా కార్యదర్శి, రాష్ట్ర సహాయ కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శిగా, అలాగే నల్గొండ పార్లమెంట్ సభ్యుడిగా రెండుసార్లు ఎన్నికై సేవలందించారని పేర్కొన్నారు. సిపిఐ ఉప ప్రధాన కార్యదర్శి, ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించి భారతదేశ రాజకీయాలపై తనదైన ముద్రవేసిన



మహనీయుడు సుధాకర్ రెడ్డి అని అన్నారు. అనేక భాషలపై ప్రావీణ్యం కలిగి, వామపక్ష భావజాలాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపజేసిన వ్యక్తి అని ప్రశంసించారు. ఆయన ప్రసంగాలకు వేలాది మంది యువత ఆకర్షితులై కమ్యూనిస్టు ఉద్యమం వైపు మలచబడ్డారని, వారిలో పలువురు జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులుగా ఎదిగారని గుర్తు చేశారు. సుధాకర్ రెడ్డి మరణం భారతదేశ వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని పేర్కొంటూ, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సిద్దిపేట జిల్లా క్లాస్ ఫోర్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం



**అక్షర రేఖ న్యూస్, ఆగస్ట్ 24, సిద్దిపేట ప్రతినిధి.** ఈరోజు పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ గ్యాదరి పరమేశ్వర్ కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి ఎన్నికల అధికారిగా కోశాధికారి అశ్వక్ అహ్మద్ పాల్గొన్నారు ఈ సమావేశంలో ఎన్నికల అధికారి ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తూ అన్ని పోస్టులకు ఏకగ్రీవమైనందున క్లాస్ ఫోర్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మహిపాల్ రెడ్డి కార్యదర్శిగా కనకరాజు అసోసియేట్ అధ్యక్షుడిగా నాగేందర్ కోశాధికారిగా జాంగిర్ లు ఎన్నుకున్నట్టు ప్రకటించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అసోసియేషన్ గురించి కష్టపడి పని చేయాలని ఉద్యోగులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలవాలని ఆఫీసులలో ఎలాంటి ఇబ్బంది వచ్చినా కూడా అండగా నిలవాలని సమస్యలు ఉంటే ఆ సమస్యల పట్ల అధికారితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఉద్యోగులందరికీ అందుబాటులో ఉండాలని సమస్యలు ఎప్పటికప్పుడు టీఎన్జీవో సంఘానికి దృష్టికి తీసుకొని రావాలని తద్వారా ఆ సమస్యలు పరిష్కరించే దిశగా సంఘం ఆలోచిస్తుందని రాష్ట్రస్థాయిలో సిద్దిపేట జిల్లా అంటే ఒక ప్రత్యేక స్థానం ఉంటుందని ఆ గుర్తింపు ఎప్పుడు అలాగే ఉంచాలని కష్టపడి కార్యాలయంలో పనిచేయాలని ఆ కష్టానికి తగ్గ గుర్తింపు ఉంటుందని దాంతోపాటు సంఘానికి సేవలు చేస్తూ సంఘం పట్ల క్రమశిక్షణ నిబద్ధతతో పని చేస్తూ ఉద్యోగులకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని క్లాస్ ఫోర్త్ ఉద్యోగులు లేకపోతే ఏ కార్యాలయంలో కూడా ఏ ఆఫీసర్ అయినా ఏ ఉద్యోగైన పని చేయడని మీసేవ ఎంతో ఉన్నతమైనదని మీరు లేకపోతే ఆఫీసులన్నీ చెత్తతో దుమ్ముతో నిండి ఉంటాయని ఆఫీస్ లో పనిచేయాలంటే కార్యాలయంలో పరిస్థితులు బాగా ఉండాలని కార్యాలయం పరిశుభ్రంగా ఉంచే విధంగా కృషి చేస్తున్నటువంటి నాలుగో తరగతి సిబ్బంది గురించి ఎంత చెప్పినా తక్కువేనని వాళ్లకు సంబంధించిన సమస్యలు టీఎన్జీవోస్ లో ఉన్నటువంటి ఉద్యోగులందరూ ఏ పని కూడా ఆపకుండా అన్ని పనులు చేసి పెట్టాలని వారు చాలావరకు కొద్దిగా తెలియని వారు ఉంటారు కావున వాళ్ళందరికీ పని చేసే బాధ్యత టీఎన్జీవో సంఘంలో ఉన్న ఉద్యోగులు అందరూ తీసుకోవాలని కోరుతూ ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి నీటిపారుదల శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మొండయ్య సిద్దిపేట యూనిట్ అధ్యక్షులు మఠం శశిధర్ కలెక్టరేట్ యూనిట్ కార్యదర్శి చెవిటి సుమన్ జెడ్పీ ఉద్యోగుల సంఘం నాయకులు కృష్ణమూర్తి పాల్గొన్నారు

## ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



యాచారం అక్షరేఖా న్యూస్ ఆగస్టు 24. 8 .2025 ఈరోజు బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక. కాంగ్రెస్ పార్టీ ఆనాటి నుండి ఈనాటి వరకు పేద ప్రజల కోసం పుట్టిందని చెప్పుకొచ్చారు ఈ దేశం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి ఇందిరమ్మ కాలము నుండి నేటి వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఈ దేశంలో రాష్ట్రంలో అభివృద్ధి పదంలో నడిపిస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షం నిలబడింది అనేక రకాలుగా పేదవాలను ఆదుకున్నది ఇందిరమ్మ రాజ్యం వచ్చి తీరుతుంది పేదల బతుకు మారుతుందని ఆందోళన చెందవలసిన అవసరం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై నల్లవెల్లి మాజీ ఎంపీటీసీ శ్రీ ఈదుల కంటి లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నుండి సీనియర్ నాయకులు. లౌడ్య శ్రీకాంత్ వారితో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కానమోని జంగయ్య. ఉపాధ్యక్షులు కాసాని వెంకటయ్య. కార్యనిర్వాణాధికారి మెమో శ్రీశైలం. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు గొరిగే ఆర్ కిషన్. గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు కంబాలపల్లి రమేష్. అధ్యక్షులు గుండ్లమల్ల వంశీ. యాచారం మండల సేవాదళ్ ప్రధాన సభావాట్ కిషన్ నాయక్. రత్నాల జంగయ్య. రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు ఆపాలి

మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**యాచారం, ఆగస్టు 24(అక్షర రేఖ) :** సబ్ రిజిస్టార్ కార్యాలయం తరలింపు సరైంది కాదని వెంటనే నిలిపివేయాలని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయంపై ఆయన కలెక్టర్ తో మాట్లాడారు. ప్రజా పాలన పేరుతో పరిపాలనను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దూరం చేస్తుందని విమర్శించారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మాణం ప్రారంభించిన ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మూలనపడేశారని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో కలెక్టర్ కార్యాలయాన్ని లక్డీకాపూల్ నుంచి కొంగరకలాన్ కు , ఆర్డిఓ కార్యాలయాన్ని గోషామహల్ నుండి ఇబ్రహీంపట్నంకు , ఆర్టిఏ కార్యాలయాన్ని హస్తినాపురం నుంచి మన్నెగూడకు తీసుకొచ్చి ప్రజలకు పాలన చేరువ చేశామని గుర్తు చేశారు.ప్రభుత్వ కార్యాలయాలకు అద్భుతమైన భవనాలు నిర్మించామన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే ఏమి చూస్తున్నారని అన్నారు. కొహెడను కూడా కాదని మంఖాలకు తరలించే చర్యలను చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ప్రజలకు కలిగే ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పూర్తయితే ఇబ్రహీంపట్నం పాత గ్రామానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.సమస్యను జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి మంచి రెడ్డి కిషన్ రెడ్డి వివరించారు. రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ కి వివరించి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## కార్టూనిస్టు శంకు మృతి పట్ల మేజిక్ రాజా దిగ్భ్రాంతి



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి:** జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్, ఆగస్టు 24. తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ సీనియర్ కార్టూనిస్టు శంకు ఆకస్మిక మృతి పట్ల స్థానిక ప్రముఖ కళాకారుడు మేజిక్ రాజా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకు మరణం కళా, సాహిత్య రంగాలకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు. గత నవంబర్‌లో హైదరాబాద్‌లో శంకుతో గడిపిన అనుభూతులను స్మరించుకున్న మేజిక్ రాజా, ఆయన కేవలం కార్టూనిస్టే కాకుండా చిత్రకారుడు, రచయిత, డాక్యుమెంటరీ ధారావాహికల దర్శకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అని అభివర్ణించారు. బాపు, ఆర్‌కే లక్ష్మణ్, శంకర్ పిళ్ళై, మారియో మిరాండా వంటి ప్రముఖులపై ఆయన రూపొందించిన డాక్యుమెంటరీలు విశేష ప్రజాదరణ పొందాయని తెలిపారు. అలాగే రావు బాలసరస్వతీ దేవి, మల్లు స్వరాజ్యం, పాలగుమ్మి విశ్వనాథం, కాపు రాజయ్య, వెంపటి చిన సత్యం వంటి మహనీయులపై రూపొందించిన తెలుగు వెలుగులు డాక్యుమెంటరీలు సాంస్కృతిక రంగానికి విలువైన ఆభరణమని అన్నారు. అలాగే అమరావతి కథలు (శంకరమంచి సత్యం రచన ఆధారంగా), కాంతం కథలు (మునిమాణిక్యం నరసింహారావు రచన), మా పసలపూడి కథలు (వంశీ రచన), సలీం కథలు (సలీం రచనలు) నిర్మించి దర్శకత్వం వహించిన శంకు, ఆ కృతులకు ఆరు నంది అవార్డులు అందుకున్నారని మేజిక్ రాజా గుర్తుచేశారు. శంకు మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు.

## ముదిరాజులను బి.సి.డి నుండి బి.సి.ఏ కి మార్చాలి-




**అక్షర రేఖ న్యూస్, ఆగస్ట్ 24, సిద్దిపేట ప్రతినిధి.** మేమెంతో మాకాంత వాటా కల్పించాలి- ముదిరాజుల పల్లె బాట కార్యక్రమం- టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడ సుంకర బోయిన మహేష్,జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ ముదిరాజులను బి.సి.డి నుండి బి.సి.ఏ కి మార్చాలని టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకరి మహేష్‌డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజు తో కలిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ మాట్లాడారు. తెలంగాణ ముదిరాజు పోరాట సమితి ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించామన్నారు. ముదిరాజులు సమస్యలతో పట్నం బాట పట్టకుండా మేమె పల్లె పల్లెలు తిరుగుతూ ముదిరాజుల సమస్యలు పరిష్కరించెంతవరకు ముదిరాజులము వెనుకడుగు వేయమని వెల్లడించారు. 57.సం. నిండిన మత్యకారులకు పింఛన్లు కేటాయించాలి..123కోట్ల చేప పిల్లలను పంపిణీ చేస్తామని చెప్పి 3 కోట్ల చేప పిల్లలను మభ్యపెడుతున్నారని డిమాండ్ చేశారు. ముదిరాజుకు సరైన వాటా కల్పించాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ముదిరాజుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ నుండి జడ్పీటీసీ పదవుల వరకు ముదిరాజుకు అవకాశం కల్పించాలని గ్రామలల్లో పెద్దమ్మ గుల్ల అభివృద్ధి కి 10 లక్షల ఆర్థిక సాయం అందజేయాలన్నారు. మేమెంతో మాకాంత వాటా కల్పించాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పారవేని రంజిత్ ముదిరాజ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ ముదిరాజ్, ఉప అధ్యక్షులు అశోక్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, కార్యదర్శులు కరుణాకర్,ప్రవీణ్ ముదిరాజ్, దుబ్బాక సత్తాన్న,శ్రీశేలం ముదిరాజ్, బుస్స వంశీ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్,దత్తు ముదిరాజ్, నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# బారాసాలోకి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎలమంచిలి శ్రీనివాసరావు...

ఆదివారం కేటీఆర్ తో భేటీ..
నిజామాబాద్ రూరల్ మాజీ
ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో.
బాన్సువాడల మారనున్న.రాజకీయ సమీకరణలు

**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి కోటగిరి** బాన్సువాడ నియోజకవర్గం లో రాజకీయ సమీకరణలు మార్పులు చేర్పులు జరగవచ్చునని ఆదివారం ఒక కథనం ప్రచురించింది. ఆ కథను వాస్తవరూపం దాల్చుతుంది. ఇప్పటికే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదిపత్యంపై, గుర్రుగా ఉన్న కాంగ్రెస్ నేతలు ఇప్పటివరకు బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ఏనుగు రవీందర్ రెడ్డి పక్కన చేరి, బాన్స్వాడ నియోజకవర్గం లో ఒకవైపు పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్గం, మరొకవైపు ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం మధ్య ఆధిపత్యం పోరు కొనసాగుతుంది. ఇది ఇలా ఉండగా పార్టీ ఫిరాయింపు దార్ల ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేయడంతో. ఒకేసారి పార్టీ ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేల గుండెల్లో దడ పుట్టింది. కొందరేమో తమ పార్టీ మారలేదు అంటున్నారు, ఇంకొకరు అసలు మేము కాంగ్రెస్లోకి చేరలేదు అంటూ చెప్పుకోవస్తున్నారు. దీనివల్ల బాన్స్వాడ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు మారవచ్చునని మన దినపత్రిక ఊహించిన విధంగానే, ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం చెందిన సీనియర్ నేతలు బారాస వైపు మల్లుతున్నారు కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తయన్న ధీమాతో బాన్స్వాడ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు అండగా నిలవడానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇప్పటినుంచే ఆయనకు మద్దతు పలకడానికి కదులుతున్నారు. దీంట్లో భాగంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే బాజీ రెడ్డి తో కలిసి, హైదరాబాద్లో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు కేటీఆర్ ను కలవడం. బాన్సువాడ లో రాజకీయ చర్చకు దారి తీసింది. కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయన్న జుకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యే హనుమాన్ షిండే సమక్షంలో బారాసలో చేరిపోయారు. దీనికి తోడు ఎన్నికల సమయంలో మన ప్రభుత్వం ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయకపోవడంతో, రేవంత్ రెడ్డి సర్కార్ పై ప్రజలు



అసంతృప్తిగా ఉన్నారు. ఇది రాబోవు ఉప ఎన్నికల్లో బారాసకు కలిసి వచ్చే కాలమవుతుంది అని రాజకీయ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. దీంట్లో భాగంగా.బారాస పార్టీ లో చేరనున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు యలమంచిలి శ్రీనివాస్ రెడ్డి వల్లేపల్లి శ్రీనివాస్ రావు ఇటీవలే హైదరాబాద్ లో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసినా కాంగ్రెస్ సీనియర్ నాయకులు . దీంతో ఎలమంచిలి శ్రీనివాసరావు తో పాటు, వల్లేపల్లి శ్రీనివాసరావు బారాస లో చేరిక ఖరారు అయినట్లే.

## జై గణేశ భక్తి సమితి తరుపున మట్టి గణపతులు పంపిణి.

ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్




**అక్షర రేఖ న్యూస్, ఆగస్ట్ 24, సిద్దిపేట ప్రతినిధి.** ఈ రోజు హైదరాబాద్ లోని అన్ని డివిజన్ లలో పర్యావరణాన్ని కాపాడుకోవడానికి కృషి చేయాలని ప్రకృతి సహజ వనరులు ఉన్నాయని ప్రతి ఒక్కరూ మన పండుగలు నేచురల్ గా జరిపించే దిశగా మనం ప్రతి జిల్లా కమిటీలు కూడా రాష్ట్ర కమిటీ ఆదేశాన్ని ప్రతి కమిటీ సభ్యుడు మట్టి గణపతులు పెట్టే విధంగా ప్రోత్సాహం అందించాలని జై గణేష భక్తి సమితి రాష్ట్ర చైర్మన్ కె ఎస్ ఆనంద్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ,మరియు జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా షేక్ పెట్ పరిధిలోని 22 బూతులకి



అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి కోటగిరి మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌరవ శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డిలి గారికి ఇంచార్జి యివ్వడం జరిగింది దానిలో భాగంగా ఈరోజు ప్రచారంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్గారు, రాష్ట్ర గిరిజన విభాగ ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్ గారు, మండల అధ్యక్షులు నందు పటేల్ గారు, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ కమ్మ సత్యనారాయణగారు, మాజీ సొసైటీ చైర్మన్ మైలారం భాస్కర్ రెడ్డి గారు డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

## ఖమ్మం కొత్త బస్టాండ్ పక్కన నూతనంగా

ప్రారంభించబడిన "పిస్తా హౌస్" హొటల్
నిర్వహణపై బెంబేలెత్తుతున్న స్థానిక ప్రజలు.



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 24** మిగిలిపోయిన వ్యర్థ పదార్థాలను ఇష్టం వచ్చినట్లు రోడ్డు పక్కన పడేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా తయారవడమే కాకుండా, నాన్ వెజ్ వ్యర్థాలను తినడానికి వచ్చిన వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ స్థానికులను పరుగులు పెట్టిస్తున్నాయి. కిచెన్ కోసం ఏర్పాటు చేసే చిమ్నీల బ్లోయర్లు పై అంతస్తులో ఏర్పాటు చేయకుండా బిల్డింగ్ మొదటి అంతస్తులో ఏర్పాటు చేయడంతో విపరీతమైన శబ్దం కాలుష్యంతో పాటు దాని నుండి వెలువడే విష రసాయనాలు క్లోరోఫ్లోరో కార్బన్లు గాలిని కలుషితం చేస్తూ పక్కన ఉన్న గృహ సముదాయాలకు ఇబ్బందికరంగా మారాయి. ఈ హొటల్ వెనుక భాగాన బస్టాండ్ ఉండటంతో బ్లోయర్లనుండి వెలువడే విషవాయులు ఆ ప్రాంతమంతా విస్తరించడం వలన దగ్గులు, తుమ్ములతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారాయి. ప్రజల ఇబ్బందులను ఏ మాత్రం పట్టించుకోకుండా లాభాలే ధ్యేయంగా హొటల్ యాజమాన్యం ప్రవర్తిస్తుంటే, పట్టించుకోవాల్సిన మున్సిపల్ అధికారులు సదరు హొటల్ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. పిస్తా హౌస్ నిర్వాకం పై స్థానికుల అభిప్రాయాలతో ప్రత్యేక కథనం త్వరలో మన "జనం ముచ్చట" ఛానెల్లో.

## కూకట్పల్లి లో జరిగిన సహస్ర అనే 10 సంవత్సరాల చిన్నారిని అత్యంత పాశవికంగా చంపిన బాలుడిని కఠినంగా శిక్షించాలని,,



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 24** ముఖ్యంగా తెలంగాణ ప్రజలను ఐదు రోజులుగా నిద్ర పట్టకుండా చేసి పసిపాపను ఇంత దారుణంగా చంపడం ఏంటి అని అందరూ బాధాకరంగా ఉంటే బ్యాట్ కోసం వెళ్లాను అని స్టోరీలు చెప్తూ, పోలీస్ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ క్రిమినల్ ని కఠినంగా శిక్షించి రాష్ట్రంలో ఇంతకు ముందుకు ఇటువంటి కేసులలో ఏ రకంగా అయితే తక్షణమే శిక్షించి, బాధితులకు న్యాయం చేసినట్లుగా,, ఇంకొకరు ఇటువంటి వాటికి పాల్పడకుండా,, పోలీస్ వారు చర్య తీసుకోవాలని తల్లిదండ్రులు ,తమ పిల్లలు ప్రవర్తన ఏ రకంగా ఉంటుంది సెల్ఫోన్లను ఏరకంగా ఉపయోగిస్తున్నారు స్కూల్లో సమాజంలో ఏరకంగా ప్రవర్తిస్తున్నారు అని వారిని చిన్నతనం నుండి గమనిస్తూ, ఉండాలని లేకపోతే, ఇటువంటి, సంఘటనలు పాల్పడతారని వారిని కష్టపడి చదివించి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకో అనే విధంగా తీర్చిదిద్దుకోవాలని,, నిర్భయ ఆర్గనైజేషన్ , అధ్యక్షురాలు న్యాయవాది, మల్లెల ఉషారాణి, పిలుపునిచ్చారు,,

## జంగం వెంకయ్య కి నివాళులర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 24** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పరిధి ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ పాటివారిగూడెం గ్రామానికి చెందిన జంగం భాస్కర్ (59 డివిజన్ మాజీ కార్పొరేటర్) తండ్రి గారైన వెంకయ్య అనారోగ్యంతో ఇటీవల చనిపోయారని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు వారి కుటుంబ సభ్యులను ఈరోజు పరామర్శించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించి ఫొటోకి నివాళు లు అర్పించి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల తో పాటు బాలసాని లక్ష్మీనారాయణ ప్రజల మనిషి ఆపద్బాంధవుడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుండ్ల అప్పారావు మరియు రాష్ట్ర నాయకులు. జిల్లా నాయకులు మండల స్థానిక నాయకులు. తుమ్మల అభిమానులు పాల్గొన్నారు. నాడు జంగం వెంకయ్య దశదిన కార్యక్రమానికి. పాటివారిగూడెం కి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు



శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి విచ్చేస్తున్నారు అని తెలియచేస్తున్నాము. మీ.. జంగం భాస్కర్, 59 డివిజన్ మాజీ కార్పొరేటర్, ఖమ్మం.

# ఉప్పల్ నియోజక వర్గ మాల సంఘాల సన్నాహక సమావేశం








ముఖ్య అతిధిగా షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు మాస శేఖర్.

**ఉప్పల్(అక్షర రేఖ)ఆగస్టు:24** ఉప్పల్ నియోజక వర్గంలో ఉన్న 10 డివిజన్ల మాల సంఘాల ముఖ్య నాయకుల సమావేశం మల్లాపూర్ డివిజన్‌లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవనములో శంకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు మాస శేఖర్ సభని ఉద్దేశించి మట్లాడుతు మాలలపై విషం కక్కుతున్న మంద కృష్ణ మాదిగ మతోన్మధుల చేతులో కీలుబొమ్మగ మారడని, అన్నదమ్ముల్లా కలిసున్న దళితులని రాజకీయ ప్రయోజనాల కోసం విభాజించాడని అన్నారు. నియోజక వర్గ మాల జాతి ముద్దు బిడ్డలు రోస్టర్ విధానాన్నీ వివరించి, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న వర్గీకరణ కేంద్రప్రభుత్వం అమోదం లేకుండనే రేవంత్ రెడ్డికి నచ్చినట్టు ఏకాభిప్రాయం తీసుకుని, మాలలకి తీరని అన్యాయం చేశాడన్నారు. వర్గీకరణ నిర్ణయం వెనకి తీసుకోకపోతే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాటం మాలలు చెప్తారన్నారు. ఈ కార్యక్రమములో మాల మహానాడు నాయకులు కోంద్ర లింగస్వామి(జానీ), నియోజకవర్గంలోని మాలలు శంకర్ , రఘు, సుదర్శన్ , ప్రసాద్, విజయ్ కుమార్, బిక్షపతి, వెంకటేష్, అనుముల వీర ,పురుషోత్తం, సాయి, అర్జున్, క్రాంతి, సందీప్ భూషణ్ ,రాంబాబు, రవికుమార్, నరేష్, మాస దామోదర్, గణేష్, శ్రీకాంత్ తధితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అమలు

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 24** 57వ డివిజన్ లో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, ఆదివారం ఖమ్మం 57వ డివిజన్ రమణ గుట్ట ప్రాంతంలో 2 కోట్ల 36 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 57వ డివిజన్ ప్రాంతంలో పేదలు ఎక్కువ ఉన్నారని స్థానిక నాయకులు కోరగా ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను అధికంగా ఇక్కడ కేటాయించడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో 2000 ఇండ్లు మంజూరు చేస్తే కేవలం 57వ డివిజన్ పరిధిలో 200 పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సాధ్యం ఉన్నంత వరకు కృషి చేస్తామని అన్నారు. రాజకీయాలకతీతంగా నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను పేదల ఇంటి వద్దకు వెళ్లి అందించాలని అన్నారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, ఇండోర్ పట్టణంలో పాటిస్తున్న పారిశుధ్య చర్యలను మన ఖమ్మం నగరంలో కూడా అమలు అనంతరం మంత్రి ఇందిరమ్మ ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గపార్థివ దేహానికి అంజలి ఘటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

హైదరాబద్ - తెలంగాణ



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 24** స్వర్గీయ సురవరం సుధాకర్ రెడ్డి కి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గొప్ప కామ్రేడ్‌కు లాల్ సలాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విద్యార్థి దశ నుంచి చివరి శ్వాస వరకు విలువలకు కట్టుబడి జీవించిన మహనీయుడు, గొప్ప కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కి లాల్ సలాం. శోకతప్త హృదయంతో వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నుంచి సీపీఐ జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు పనిచేయడం అంటే ఎంతటి నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదల ఉంటేనే సాధ్యం. సుధాకర్ రెడ్డి చిన్ననాటి నుంచే ప్రజల జీవనస్థితిగతుల్లో మార్పు రావాలని కాంక్షించారు. సీపీఐలో కీలక నేతగా ఉన్నప్పటికీ అధికారపక్ష నేతలతో సంప్రదింపులు జరిపి ప్రజల కోసం పనిచేసేవారు. 2004లో విద్యుత్ పోరాటంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి ఆయన చేసిన పోరాటం మరువలేనిది. ఆ విద్యుత్ పోరాటం అనంతరం ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సురవరం సుధాకర్ రెడ్డి ఆలోచనలు ప్రతిఫలించాయి. వారి సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎప్పుడూ పరుష పదజాలం వాడలేదు. ఎవరినీ శత్రుభావంతో చూడలేదు. వారిని నేను అత్యంత అభిమానం గల నాయకుడిగా చూస్తాను. వారికి గౌరవం ఇవ్వాలన్న ఆలోచనతోనే అంతిమ సంస్కారాలు అధికారికంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు కేబినెట్ సహచరులు అందరూ మగ్దూమ్ భవన్‌కు వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది. వారితో పాటు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, ఖమ్మం జిల్లా ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, వైరా నియోజకవర్గ పీసీసీ సభ్యులు, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు..

## మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.



**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి కోటగిరి.** గత కొన్ని రోజుల క్రితం బరంగేడిగి గ్రామానికి చెందిన లక్క పల్లి గంగో డా హఠాత్తుగా మరణించడం జరిగింది కావున ఆయన ఇద్దరు పిల్ల లు అనాథగా మారడంతో పెద్ద ఎకారలో వాళ్ల బంధువులు దగ్గర ఉంటున్న పిల్లలకి తన వంతు సహాయం చేశారు

# కేజీబీవీల్లో ద్వారా నాణ్యమైన విద్య బోధనకు చర్యలు

:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 24(అక్షర రేఖా న్యూస్):**ఆదివారం శంకరంపేట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాఫ్ హాజరు రిజిస్టర్, ఎ యన్ సి రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ డి డి వివరాలు, ఇప్పటి వరకు ఈ నెలలో ఎన్ని ప్రసవాలు జరిగాయని డాక్టర్ అడిగారు. ఈ డి డి క్యాలెండర్ ను పీహెచ్సీలో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలు అయ్యే విధంగా చూడాలని అన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రజలకు సోకకుండా వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై ప్రజల దృష్టి సారించేలా చూడాలన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించారు. ఈ పరిశీలించిన విద్యార్థినులకు అందుతున్న మెనూ వంటలను రుచి చూసి రుచి – సుచితో కలిగిన పరిశుభ్రమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు.కలెక్టర్ తరగతి గదులలో విద్యార్థినిల విద్యా సామర్థ్యాలను ప్రశ్నలు జవాబులు రూపంలో



అడిగి తెలుసుకునే సంస్కృతి వ్యక్తం చేశారు కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యుత్, తాగునీరు, బాత్రూం వంటి అంశాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు



సబ్జెక్టుల వారీగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ కేజీబీవీల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ వ్యాప్తంగా గణేష్ మండపాలకు, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్

: చీఫ్ ఇంజనీర్, తెలంగాణ విద్యుత్ శాఖ

**జగిత్యాల జిల్లా బ్యూరో ( ఆగస్టు24 అక్షర రేఖ న్యూస్)** ఉచిత విద్యుత్ ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ విద్యుత్ శాఖ, టి జి ఎస్ పి డి సి ఎల్.తెలంగాణ వ్యాప్తంగా గణేష్ మండపాలకు 2025 ఆగస్టు 27 వ తేదీ నుండి 2025 సెప్టెంబర్ 6 వ తేదీ వరకు, దుర్గామాత మండపాలకు 2025 సెప్టెంబర్ 24 వ తేదీ నుండి 2025 అక్టోబర్ 2 వ తేదీ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు తెలంగాణ విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ ఆదేశాలను జారీచేశారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డిమాండ్ మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గణేష్ మండపాలకు, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ మండపాల ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజా దర్బార్

:మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 24(అక్షర రేఖా న్యూస్):** ఆదివారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాయంత్రం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయికి అందేలా కృషి చేస్తానన్నారు. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు అందిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు లేని వారందరికీ రేషన్ కార్డులు ఇప్పిస్తామన్నారు. ఎన్నికల్లో చెప్పిన విదంగా ఆరు గ్యారెంటీ లను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మెదక్ నియోజకవర్గం లో మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కి కోట్లాది రూపాయల నిధులు తెచ్చినట్లు తెలిపారు.నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి వారి కష్ట సుఖాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గం లోని సుమారు నాలుగు వందల మందికి పైగా ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని తమ తమ సమస్యలపై విజ్ఞప్తులను తీసుకొచ్చి ఎమ్మెల్యే కు అందజేశారు. సమస్యలపై ఎమ్మెల్యే స్పందిస్తూ కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించగా మరిన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ ప్రజా దర్బార్ లో మున్సిపల్ మాజీ చేర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, ఉప్పల రాజేష్ శ్రీనివాస్ చౌదరి, గంగాధర్ ఆంజనేయులు గౌడ్, లింగం, లక్ష్మీనారాయణ గౌడ్, క్రిష్ణ, లల్లూ, హరిత నర్సింగ్ రావ్, తహేర్,మహిపాల్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు పంట నష్ట పరిహారం గురించి

వ్యవసాయ శాఖ మంత్రి గారితో మాట్లాడడం జరిగింది

మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పటేల్



**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి కోటగిరి** జుక్కల్ నియోజకవర్గంలోని గుండెకల్లూర్ మరియు పలు గ్రామాలలో అకాల వర్షాల వల్ల వరదకు పంట నష్టం జరిగిన పొలాలను మన మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ బిబి పాటిల్ గారు పరిశీలించి రైతులకు జరిగిన పంటనష్ట పరిహారం గురించి వ్యవసాయ శాఖ మంత్రి గారితో మాట్లాడటం జరిగింది.

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

: జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 24(అక్షర రేఖా న్యూస్):** విద్యాసంస్థలలో ర్యాగింగ్ చేయడం నేరం, ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు" అని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. 1997 నుండి అమల్లో ఉన్న "ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్" ప్రకారం ర్యాగింగ్ ఒక క్రిమినల్ నేరం. విద్యార్థులు తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు, విద్యాసంస్థల నుండి తొలగింపు, భవిష్యత్తులో విద్యా ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. సీనియర్లు జూనియర్లను వేధించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని హెచ్చరించారు.అలాగే, విద్యాసంస్థల యాజమాన్యం పట్ల కూడా ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేశారు: ప్రతి కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీలు, స్క్వాడ్‌లు ఏర్పాటు చేయాలి.కొత్తగా చేరిన విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి. అవగాహన కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిరంతరంగా నిర్వహించాలి. విద్యార్థులు ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు ఎదుర్కొన్నా కళాశాల యాజమాన్యనికి లేదా నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ర్యాగింగ్ అనేది విద్యార్థుల వ్యక్తిగత భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు.విద్యార్థుల పిర్యాదు కోసం డయల్ 100 లేదా మెదక్ పోలీస్ కంట్రోల్ రూమ్: గాని పిర్యాదు చేయాలి.

## భార్యపై మారణాయుధంతో దాడి చేసిన భర్త

**తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి బాధితురాలు**

**హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన స్థానికులు**

**సంఘటన స్థలానికి చేరుకునీ విచారణ నిర్వహించిన ఎస్సై లక్ష్మీ భార్గవి**

కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై ఆగ్రహానికి గురైన భర్త మారణాయుధంతో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండల పరిధిలోని మాటూరు గ్రామం బీసీ కాలనీలో జరిగింది. శనివారం అర్ధరాత్రి జరిగినట్లుగా తెలుస్తున్న ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిల్లసూర్యనారాయణ ప్రైవేట్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవన సాగిస్తున్నారు. అరకొర ఆర్థిక సమస్యలు కుటుంబ భారంతో భార్యాభర్తల మధ్య నెలకొన్న మనస్పర్ధలు నేపథ్యంలో శనివారం డ్రైవర్ విధులకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన భర్త సూర్యనారాయణ(32) భార్య సాయి నాగలక్ష్మి(26) తో చిన్న సమస్యపై ఘర్షణపడ్డారు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన సూర్యనారాయణ అందుబాటులో ఉన్న మారణాయుదంగా ఉన్నట్లుగా గుర్తించిన వస్తువుతో భార్యపై దాడికి దిగినట్లు, ఈ దాడిలో నాగలక్ష్మి మెడపై బలమైన ఘాట్లు పడి రక్తస్రావం కావడంతో బాధితురాలు కేకలు వేసుకుంటూ ఇంట్లో నుండి రోడ్డుపైకి వచ్చి కింద పడిపోవడంతో బయటికి వచ్చిన స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. నాగలక్ష్మి మెడపై బలమైన గాయం తో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సంఘటన జరిగిన సమాచారాన్ని తెలుసుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించారు. స్థానికులతో ఆదివారం ఉదయం మరోసారి పరిశీలన సందర్భంగా విచారణ నిర్వహించిన ఆమె నిందితునిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సూర్యనారాయణ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు ఉండగా ప్రస్తుతం నాగలక్ష్మి గర్భవతిగా ఉన్నట్లు సమాచారం. బాధితురాలు అమాయకురాలు గా అణుకువగా ఉంటుందని, సూర్యనారాయణ ఆమెపై గతంలో కూడా దాడి చేసి కొట్టినట్లు నమోదైన కేసు పోలీస్ రికార్డుల్లో ఉన్నట్లు ఈ సంఘటన అనంతరం గ్రామంలో పలు విధాలుగా చర్చించుకోవడం గమనార్హం.

## అమ్మాయి కోసం గొడవ..!

## కత్తులు, కొడవళ్ళతో యువకులు హల్చల్..

మహబూబాబాద్ పట్టణంలో యువకులు కత్తులు, కొడవళ్ళతో హల్చల్ చేశారు. అమ్మాయి కోసం ఇద్దరు యువకుల మధ్య మొదలైన గొడవ కత్తులు, కొడవళ్ళతో దాడికి దిగేవరకు వెళ్ళింది. ఆదివారం ( ఆగస్టు 24 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. జిల్లాలోని బయ్యారం మండలానికి చెందిన ఒక వర్గం యువకులు మహబూబాబాద్ పట్టణానికి చెందిన మరో వర్గం యువకులపై కత్తులతో దాడికి పాల్పడ్డారు.ప్రియురాలి కోసం ఇద్దరు యువకుల మధ్య మొదలైన గొడవ కత్తులతో దాడికి దిగే స్థాయికి వెళ్ళింది. ఇరువర్గాల యువకులు ఒకరిపై ఒకరు కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్థానికులు అడ్డుకోవడంతో ఒక వర్గం యువకులు కారులోనే కత్తులు వదిలేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించారు స్థానికులు. స్థానికుల సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. పరారీలో ఉన్న బ్యాచ్ కోసం గాలిస్తున్నారు పోలీసులు. యువకుల మధ్య ఘర్షణకు కారణమైన అమ్మాయి ఎవరు?, గొడవకు గల కారణాలేంటి వంటి వివరాలపై ఆరా తీస్తున్నారు పోలీసులు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలుకండి

**పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాల్ రెడ్డి**

**ఘట్‌కేసర్ :** బ్రహ్మకుమారి సోషల్ సర్వీసింగ్ యూనివర్సల్ బ్రదర్ హుడ్ డే విశ్వ సౌభ్రాతృత్వ దినోత్సవం సెకండ్ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ దాది ప్రకాష్ మని స్మృతి ద్వితీయ సంవత్సరం సందర్భంగా పోచారం మున్సిపాలిటీ టౌన్షిప్ బ్లాక్ ఏ, బి 10 ఫ్లాట్ లో నిర్వహించారు, లైన్స్ క్లబ్ మరియు ఆదిత్య హాస్పిటల్ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యంతో ఈ క్యాంపు నిర్వహించారు, ఈ సందర్భంగా మెట్టు బాల్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసి మనిషి ఆరోగ్యాన్ని కాపాడిన వాళ్లు అవుతారని, ఈ క్యాంపు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఏడు గంటలకు నిర్వహించబడు తుందన్నారు, ఇప్పటివరకు దాదాపు వంద మంది పైగా రక్తదానంలో పాల్గొంటారని అనుకుంటున్నామన్నారు, రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడ వచ్చని, ఒక వ్యక్తి రక్తాన్ని ఎన్నిసార్లు అయినా దానం చేయొచ్చన్నారు, మీ దాతృత్వం మరొకరి జీవితంలో సరికొత్త ఆశను చిగురింపజేస్తుంది. సాటి మనిషి ప్రాణాలు కాపాడటంలో రక్తదానానికి మించిన దానం లేదు. రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అన్నారు,ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డాక్టర్లు డాక్టర్ కమల డాక్టర్ విజయకుమార్ వారి బృందం మరియు ఆదిత్య హాస్పిటల్ బ్లడ్ సెంటర్ మెట్టు బాల్ రెడ్డి దంపతులు ఈ శిబిరంలో పాల్గొన్నా రు, అనంతరం నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన మున్సిపల్ కమీషనర్ ను కలిసి శాలువాతో సన్మానించారు,

## ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేసిన మిరియాల ప్రీతం

**టిపిసిసి జనరల్ సెక్రటరీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో నిర్వహణ**

**శేరిలింగంపల్లి :** వినాయక చవితి పర్వదినాన పురస్కరించుకుని మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ ప్రశంసనీయం అని జగదీశ్వర్ గౌడ్ అన్నారు.మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సుమారు 3 వేల మట్టి వినాయకులు ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం టిపిసిసి జనరల్ సెక్రటరీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,రంగారెడ్డి డిసిసి వైస్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్, గిరి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... మిరియాల ప్రీతం తమ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం మట్టి వినాయకులు పంపిణీ కార్యక్రమం చాలా అద్భుతంగా నిర్వహిస్తారు.మట్టి వినాయకులు పూజించడం ద్వారా పర్యవరానికి ఎంతో మేలు చేసిన వాళ్ళు అవుతామని భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండడానికి కాలుష్య రహిత సమాజాన్ని ఏర్పాటు చేసే బాధ్యత మనందరికీ ఉందని ఆయన పేర్కొన్నారు

## ప్రజా పాలనలో నెరవేరుతున్న పేదోడి సొంతింటి కల

భూమి పూజలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి



**తరిగోప్పుల (అక్షర రేఖ) ఆగస్టు:24** జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగోప్పుల మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి సమక్షంలో పేదలకు మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజా చేసి కొబ్బరికాయలు కొట్టీ ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతు గత ప్రభుత్వం ఇండ్లు ఇవ్వకుండా మోసాగించిదన్నారు. ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి అదుకుంటుందన్నారు. ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం విడతల వారీగా రూ, 5 లక్షలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమచేస్తుందని అన్నారు. మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బృంగి శివకుమార్, ఆర్జుల పోసిరెడ్డి, ఎర్రవెల్లి పోచయ్య, ఎడ్ల నవిన్ కుమార్, వెంకటేష్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశంలో పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 24** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో వెంగళరావు నగర్ పరిధిలోని 14 బుత్ లకు సంబంధించిన బుత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,విత్తనాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లిహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్నారు,నేతలంతా ఐక్యంగా పనిచేయాలని కోరారు.. అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పని చేయాలని దిశా నిర్దేశం చేశారు.

## గణేష్ ఉత్సవాల సన్నా హక సమావేశం ఇబ్రహీంపట్నంలో డీసీపీ




**యాచారం అక్షర రేఖ న్యూస్** ఆగస్టు 24. 8 .2025 ప్రజలకు ఇబ్బంది పెట్టొద్దు డిజె సౌండ్ తో. వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జరుపుకొని ఆదర్శంగా ఉండాలని మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి గారు

## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 24** హైదరాబాద్ కూకట్ పల్లి లోని కోలన్ రాఘవరెడ్డి ఫంక్షన్ హాల్ నందు కంభంపాటి సత్యనారాయణ సతీమణి కంభంపాటి జయలక్ష్మి దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గోని,వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

## ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉత్సవాలు



డిసిపి సునీత రెడ్డి

**యాచారం, ఆగస్టు 24 (అక్షర రేఖ) :** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని డిసిపి సునీత రెడ్డి సూచించారు. గణేష్ ఉత్సవాలకు సంబంధించిన సన్నాహక సమావేశం ఇబ్రహీంపట్నంలో డిసిపి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ప్రజలకు సౌకర్యం కలగకుండా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకొని ఆదర్శంగా ఉండాలన్నారు.

# భారత్ ఎకానమీకి 'పర్యాటకం' దన్ను

2024లో రూ.21.15 లక్షల కోట్ల ఆదాయం

దేశీయ పర్యాటక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి అనంతరం పర్యాటకం తిరిగి పూర్వ స్థాయిని మించి పుంజుకుంది. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకం రెండూ బలంగా విస్తరిస్తున్నప్పటికీ, వసతి మౌలిక సదుపాయాలలో గణనీయమైన కొరత ఉందని నీతిఆయోగ్ తాజా నివేదికలో స్పష్టం చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ అంచనాల ప్రకారం పీక్ సీజన్లలో దేశవ్యాప్తంగా రెండు లక్షలకు పైగా హొటల్ గదుల కొరత ఉంటుందని నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో హోమ్ స్టేలు కీలక ప్రత్యామ్నాయంగా మారుతున్నాయని, వాటి విస్తరణకు మరిన్ని మార్గాలను అనుసరించాల్సిన అవసరం ఉందని నివేదిక సూచించింది.

**ప్రత్యామ్నాయ వసతి రంగం పురోగతి**

పర్యాటక రంగం విస్తృతంగా పెరుగుతున్న తరుణంలో వసతి మౌలిక సదుపాయాల లోటును భర్తీ చేయడానికి ప్రత్యామ్నాయ వసతి కీలక పరిష్కారంగా నిలుస్తోంది. కొత్త హోటళ్ల నిర్మాణానికి అధిక పెట్టుబడి, నియంత్రణ ఆమోదాలు, భూమి లభ్యత అవసరం. అయితే, హోమ్ స్టేలు తక్కువ ఖర్చుతోనే చక్కటి వసతి సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రత్యేకించి మారుమూల ప్రాంతాలు, ద్వితీయ%-%తృతీయ శ్రేణి నగరాలకు ఇవి ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయి. పర్యావరణ స్పృహ, కమ్యూనిటీ ఆధారిత పర్యాటకంతో వీటిని అనుసంధానం చేయాలని నివేదిక సూచించింది. హోమ్ స్టేల కోసం కేంద్రం, రాష్ట్రాలు ఒక నమూనా విధానం రూపొందించాల్సిన అవసరం ఉందని స్పష్టం



చేసింది. నివేదిక సిఫారసు చేసిన అంశాల్లో.. కొత్త ఆపరేటర్లకు సాంకేతిక సహాయం, ప్రాజెక్టు నిర్వహణ నైపుణ్యం, ఉత్తమ పద్ధతులపై మార్గదర్శకం, ఆర్థిక, ఆర్థికేతర రాయితీలు, గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు ప్రత్యేక మద్దతు, నీరు, విద్యుత్, ఆస్తి పన్నులలో నివాస రేట్ల రాయితీలు, హోమ్ స్టే రిజిస్ట్రేషన్ కోసం సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థ ఏర్పాటు వంటివి ఉన్నాయి.

**నివేదికలోని కొన్ని ముఖ్యాంశాలు..**

' 2024లో ప్రయాణ%-%పర్యాటక రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.21.15 లక్షల కోట్లు అందించింది. ఇది 2019తో పోలిస్తే 21 శాతం పెరుగుదల.

' వచ్చే దశాబ్దంలో ఈ రంగం రూ.43.25 లక్షల కోట్లు ఆర్థిక వ్యవస్థకు అందజేస్తుంది. ఇది దేశ జీడీపీలో 7.6 శాతంగా ఉంటుంది.

' 2024లో దేశీయ పర్యాటకులు రూ.16 లక్షల కోట్లు ఖర్చు చేశారు. ఇది 2019తో పోలిస్తే దాదాపు 25 శాతం అధికం. 2034 నాటికి ఈ ఖర్చు రూ.28.70 లక్షల కోట్లు చేరనుంది.

' అంతర్జాతీయ పర్యాటకులు 2024లో రూ.2.85 లక్షల కోట్లు ఖర్చు చేయగా, 2034 నాటికి అది రూ.4.07 లక్షల కోట్లు దాటుతుందని అంచనా.

' ప్రస్తుతం పర్యాటక రంగంలో 4.32 కోట్ల మంది ఉపాధి పొందుతున్నారు. అంటే, ప్రతి 11 ఉద్యోగాలలో ఒకటి ఈ రంగానిదే. 2034 నాటికి ఈ రంగంలో ఉపాధి 6.3 కోట్లకు పెరుగుతుంది.

' పర్యాటకుల అభిరుచులు కూడా మారుతున్నాయి. సుదీర్ఘమైన, ప్రయోజనకరమైన ప్రయాణాలపై వారు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.

' 87 శాతం మంది పర్యాటకులు కొత్త గమ్యస్థానాల్లో పర్యటించి, ఆ అనుభూతులను పదిలపరచుకోడానికి దీర్ఘకాల పర్యటనలను కోరుకుంటున్నారు.

' వర్కేషన్స్ (విహార ప్రదేశంలో ఉంటూ పని చేయడం), డిజిటల్ నోమాడ్ (స్థిర నివాసం లేకుండా, ప్రపంచంలోని ఏ ప్రదేశం నుంచైనా ఆన్‌లైన్‌లో పని చేసేవాడు) సంస్కృతి పెరుగుతున్నందున దీర్ఘకాల వసతిపై డిమాండ్ పెరిగింది.

' హోమ్ స్టేలు, ఆఫ్‌బీట్ అలాగే గ్రామీణ పర్యాటకం వేగంగా విస్తరిస్తున్నాయి. దేశీయ హోమ్ స్టే మార్కెట్ 2024ులో రూ.4,722 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.

' ఈ మారుతున్న ధోరణులు పర్యావరణ హిత, వెల్‌నెస్ టూరిజం, గ్రామీణ హోమ్ స్టేల వంటి ప్రత్యామ్నాయ పర్యాటక నమూనాలకు దారి తీస్తున్నాయి.

## మొదటిసారి రుణం తీసుకునేవారికి కనీస సిబిల్ స్కోర్ అక్కర్లేదు



న్యూఢిల్లీ

మొదటిసారి బ్యాంకు రుణం తీసుకునే వారికి కనీస సిబిల్ స్కోర్ అవసరం లేదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా గత వారం లోక్‌సభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి మాట్లాడుతూ.. మొదటిసారి రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి క్రెడిట్ స్కోర్ తక్కువగా లేదా సున్నాగా ఉంటే రుణ దరఖాస్తులను బ్యాంకులు తిరస్కరించరాదన్నారు. ఈ సందర్భంగా ఆర్బీఐ ఇచ్చిన ఆదేశాలను ఆయన ప్రస్తావించారు. కేవలం క్రెడిట్ చరిత్ర లేదన్న కారణంతో మొదటిసారి రుణం తీసుకునే వారి రుణ దరఖాస్తును బ్యాంకులు తిరస్కరించరాదని ఆర్బీఐ సూచించినట్టు తెలిపారు. రుణ దరఖాస్తులకు ఆర్బీఐ కనీస క్రెడిట్ స్కోర్‌ను ఏమీ సూచించలేదన్నారు. మొదటిసారి రుణం తీసుకునే వారికి సిబిల్ స్కోర్ తప్పనిసరి కాకపోయినప్పటికీ దరఖాస్తుదారుల నేపథ్య తనిఖీని నిర్వహించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ బ్యాంకులను కోరింది. వీటిలో క్రెడిట్ చరిత్ర, గత చెల్లింపుల చరిత్ర, చెల్లింపుల్లో జాప్యం, రుణాల సెటిల్‌మెంట్ వంటివి ఉంటాయి. కాగా క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు(సీఐసీ) ఒక వ్యక్తికి క్రెడిట్ రిపోర్టులను ఇవ్వడానికి రూ.100 వరకు చార్జీని వసూలు చేయవచ్చని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అంతకు మించిన మొత్తం ఆమోదనీయం కాదన్నారు.

**సిబిల్ స్కోర్ అంటే?**

సిబిల్ అంటే.. క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ఇండియా) లిమిటెడ్. సిబిల్ స్కోర్ అనేది క్రెడిట్ యోగ్యతను నిర్ణయించే మూడంకెల సంఖ్య. ఈ స్కోర్ 300 నుంచి 900 వరకు ఉంటుంది. వ్యక్తిగత, బంగారం, గృహ, ఇతర బ్యాంకు రుణాలను తీసుకోవడానికి ఒక వ్యక్తి అర్హతను నిర్ణయించడానికి గాను సిబిల్ ఇచ్చే స్కోర్‌ను బ్యాంకులు వినియోగిస్తుంటాయి. స్కోరు 750అంతకంటే మెరుగ్గా ఉంటే పలు రుణాల ఆమోదానికి అర్హత ఎక్కువగా ఉంటుంది.

# 'ఓట్ల చోరీ' తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ ఉంది

ఓట్ల చోరీ తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ నిమగ్నమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. విపక్షాల ప్రభుత్వాలను 30 రోజుల్లో కూల్చి వేసేందుకే కేంద్రం 130వ రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. అరెస్టులను ఆయుధంగా ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచడమే లక్ష్యంగా బీజేపీ ఈ బిల్లు తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఏదైనా కేసులో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్టు అయ్యి వరుసగా 30 రోజులపాటు జైలులో ఉంటే, వారు పదవి కోల్పోయేలా కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో మూడు బిల్లులు ప్రవేశపెట్టింది. వాటిని ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ, 'ఈ బిల్లులు పౌరులు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి ఈడీ, సీబీఐ లాంటి సంస్థలకు అవకాశం కల్పిస్తాయి. ఇది ప్రజాస్వామ్యంపై బుల్డోజర్ నడపడం లాంటిది' అని పేర్కొన్నారు.

హరియాణా, మధ్యప్రదేశ్‌లో నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు దిల్లీలోని ఇందిరా భవన్‌లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖర్గే బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓటు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్?ఐఆర్?) ద్వారా ఓట్లను తొలగించే ప్రక్రియను బీజేపీ మున్ముందు కొనసాగిస్తుందని, వాటి పట్ల జిల్లా అధ్యక్షులు అప్రమత్తంగా ఉండాలని ఖర్గే సూచించారు. రాహుల్ గాంధీ చేపడుతున్న 'ఓటు అధికార్ యాత్ర' నుంచి ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ప్రధాని మోదీ చొరబాటుదారుల అంశాన్ని లేవనెత్తారని మండిపడ్డారు. అవినీతి గురించి మాట్లాడుతున్న ప్రధాని అక్రమాలు చేసిన వారందరినీ పార్టీలో చేర్చుకొని మంత్రులు చేశారని ఖర్గే ఆరోపించారు.



**'కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి'**

ఈ సందర్భంగా, సంస్థాగతంగా కాంగ్రెస్?ను బలోపేతం చేయాలని ఖర్గే డీసీసీ అధ్యక్షులకు సూచించారు. బూత్?, మండల్ కమిటీలను ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ ప్యానెల్?లోని వ్యక్తులు పార్టీకి విధేయులుగా ఉండేలా, కాంగ్రెస్ సిద్ధాంతం నుంచి చలించకుండా చూసుకోవాలని ఖర్గే సూచించారు. ఎవరు ప్రలోభపెట్టినా, కాంగ్రెస్?కు విధేయులుగా ఉండే వ్యక్తులు పార్టీకి అవసరం అని నొక్కి చెప్పారు. అంతేకాదు, 'జిల్లా అధ్యక్షులకు ప్రాధాన్యం ఇవ్వకుండా పార్టీని తిరిగి అధికారంలోకి తేలేమని నేను, రాహుల్ గాంధీ గ్రహించాము. అందుకే డీసీసీలకు ప్రాధాన్యం కల్పిస్తున్నాం' అని ఖర్గే తెలిపారు.

**'ఓట్ల చోరీని 6నెలల తర్వాత గుర్తించాం'**

"కర్ణాటకలోని మహాదేవపురలో ఓట్ల చోరీ గురించి మాకు ఆరు నెలల పరిశోధన తర్వాత తెలిసింది. దీని గురించే రాహుల్ గాంధీ వివరణాత్మకంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పుడు బిహార్?లో బీజేపీ, ఈసీ కలిసి ఎస్?ఐఆర్ అనే కొత్త ఎత్తుగడను వేశాయి. అయితే దీనికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పార్లమెంట్?లో ఈ అంశంపై చర్చించాలని మేము కోరాం. కానీ ఓటు చోరీ చర్చ జరగకుండా బీజేపీ జాగ్రత్తపడింది. ఇకపై ఎస్?ఐఆర్ వంటి స్కీమ్?లతో బీజేపీ మన ప్రజల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తూనే ఉంటుంది. కనుక కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దీనిపై చాలా అప్రమత్తంగా ఉండాలి. బీజేపీ వ్యక్తులు, బీఎల్?ఓలు మన ప్రజల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగిస్తే, వెంటనే వారిని పట్టుకోవాలి. ఈ దేశంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కాంగ్రెస్ ఇచ్చిన గిఫ్ట్ అని చెప్పాలి. ఎందుకంటే రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. దీని ద్వారా ప్రజాస్వామ్యంలో యువత పాల్గొనేలా చేశారు" అని మల్లికార్జున ఖర్గే చెప్పారు.

**'ప్రతిపక్ష నేతలను తొలగించే కుట్ర'**

"మన దేశంలో ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐలు 193 కేసులు పెట్టాయి. కానీ వాటిలో కేవలం రెండు కేసుల్లో మాత్రమే నిందితులు దోషులుగా తేలారు. సీబీఐ చాలా మంది ముఖ్యంత్రులు, మంత్రులను అరెస్ట్ చేసి నెలల తరబడి జైలులో ఉంచింది. కానీ ఇప్పుడు తన వద్ద ఎలాంటి ఆధారాలు లేవని చెబుతోంది. ఒక వేళ కేంద్రం తెచ్చిన బిల్లులు పార్లమెంట్?లో పాస్? అయితే, విపక్ష నేతలను అరెస్టులు అనే ఆయుధంతో బీజేపీ తొలగించే ప్రయత్నం చేస్తుంది" అని ఖర్గే ఆరోపించారు. కేంద్రం తెచ్చిన బిల్లుల ప్రకారం, కనీసం ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించదగిన నేరాలపై ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్ట్ అయితే, వారు వరుసగా 30 రోజులు కస్టడీలో ఉంటే, వారు 31వ రోజున తమ పదవులు కోల్పోతారు.

## ఓట్ల తారుమారుకు మోదీ యత్నం



అరారియా

ఓటర్ల జాబితాలను తారుమారు చేసేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. బిహార్లో జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) ద్వారా పేదల ఓట్లు దొంగిలించాలని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. చిన్న పిల్లలు సైతం 'ఓట్ల దొంగా.. గద్దె దిగు' అంటున్నారని.. ఈసీ వారితో మాట్లాడాలని సూచించారు. ఆయన చేపట్టిన 'ఓటర్ అధికార యాత్ర' ఆదివారం అరారియా చేరుకుంది. ఓటర్ అధికార యాత్ర సందర్భంగా రాహుల్, తేజస్వి బుల్లెట్‌పై కాసేపు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి భద్రతావలయాన్ని ఛేదించుకుని వచ్చి రాహుల్ ఎడమ భుజంపై ముద్దుపెట్టాడు. వెంటనే భద్రతాసిబ్బంది అతడిని కొట్టి సెక్యూరిటీ జోన్‌కు దూరంగా తీసుకెళ్లి వదిలిపెట్టారు. ఇదిలా ఉండగా, బిహార్లో ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా చేపట్టిన ఓటర్ల డాక్యుమెంట్ల తనిఖీ ముమ్మరంగా సాగుతోందని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఇప్పటివరకు 98.2 శాతం మంది డాక్యుమెంట్లు సమర్పించారని తెలిపింది. ధ్రువపత్రాలకు ఇంకా 8రోజుల సమయం మాత్రమే ఉందని పేర్కొంది.

# అంతరిక్షం నుంచి ఎంతో అందంగా భారత్

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి భారత్ చాలా అందంగా కనిపించిందని భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా చెప్పారు. ప్రపంచంలోని ప్రత్యేక స్థానంలో, విశిష్ట ఆకారంలో ఉన్నందు వల్లే మన దేశం అలా కనిపించి ఉండొచ్చన్నారు. తాను భారతీయుడిని అయినందున ఈ మాట చెప్పడం లేదని, ఐఎస్ఎస్‌లోని ఏ వ్యోమగామిని అడిగినా ఈ విషయాన్నే చెబుతారని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకించి రాత్రి టైంలో హిందూ మహాసముద్ర మార్గంలో దక్షిణ దిశ నుంచి ఉత్తర దిశకు ఐఎస్ఎస్ వెళ్లేటప్పుడు, భారత్ చాలా అద్భుతంగా కనిపిస్తుందన్నారు. గగన్‌యాన్ మిషన్ కోసం ఎంపికైన నలుగురు గగన్ యాత్రీలను సత్కరించేందుకు భారత వాయుసేన ఆదివారం న్యూదిల్లీలోని సుబ్రతో పార్క్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈసందర్భంగా నలుగురు గగన్ యాత్రీలు శుభాంశు శుక్లా (గ్రూప్ కెప్టెన్), పీవీ నాయర్ (గ్రూప్ కెప్టెన్), అజిత్ క్రిష్ణన్ (గ్రూప్ కెప్టెన్), అంగద్ ప్రతాప్ (గ్రూప్ కెప్టెన్)లను రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సన్మానించారు. ఈ సందర్భంగా శుభాంశు శుక్లా మాట్లాడుతూ, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తాను చవిచూసిన అనుభూతి గురించి వివరించారు. అక్కడి నుంచి తాను రికార్డ్ చేసిన భారతదేశం వీడియోను చూపిస్తూ, భూమి ఎగువ వాతావరణంలో ఆక్సిజన్ ఆకుపచ్చ కాంతి, నక్షత్రమయ ఆకాశం ఉన్నాయన్నారు. హైదరాబాద్, బెంగళూరు నగరాలను శుభాంశు శుక్లా ప్రస్తావిస్తూ, ఈ రెండు నగరాల్లో సూర్యోదయం కావడాన్ని ఐఎస్ఎస్‌లోని వ్యోమగాములు రోజూ



స్పష్టంగా చూడగలుగుతారని చెప్పారు. ఈ గొప్ప సీన్‌ను వ్యోమగాములు ఒక రోజులో ఏకంగా 16 సార్లు చూడగలుగుతారని, అయినా ఏ ఒక్కసారి కూడా బోర్ కొట్టదన్నారు. కొన్ని నెలల క్రితమే అమెరికాకు చెందిన యాక్సియం- 4 మిషన్ ద్వారా శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాని(ఐఎస్ఎస్)కు వెళ్లొచ్చారు. అక్కడ ఎదురైన అనుభూతిని తెలిపే క్రమంలో ఆయన ఈవివరాలను వెల్లడించారు.

**నేను సిగ్గరిని, సంకోచించే వాడిని!**

"భారత వాయుసేనలో చేరిన కొత్తలో నేను సిగ్గరిని. మాట్లాడాలన్నా సంకోచించే వాడిని. నా నిర్ణయాలపై నాకే సందేహాలు వస్తుండేవి. అంతరిక్ష ప్రయాణం చేసే అవకాశం లభిస్తుందని అస్సలు అనుకోలేదు. దాని గురించి ఎన్నడూ కలలు కూడా కనలేదు. రాకేశ్ శర్మ అంతరిక్ష యాత్ర గురించి చిన్నప్పుడు కథలు మాత్రం వినేవాడిని. అటువంటి నన్ను భారత వాయుసేన ఈ స్థాయికి తీసుకొచ్చింది. నాలో ఈ గొప్ప మార్పుకు వాయుసేనే కారణం. విమానంలోని కాక్‌పిట్ నా గొప్ప గురువు. ఈ యూనిఫామ్‌కు నేను రుణపడి ఉంటాను. భారత వాయుసేనకు నా ధన్యవాదాలు. ఇక్కడ కూర్చున్న వాళ్లంతా తమతమ స్థాయుల్లో చక్కగా విధులను నిర్వర్తించి ఉంటారు. నేనూ అలాగే ఫీలవుతాను. ఏ బాధ్యతను అప్పగించినా చక్కగా నిర్వర్తిస్తాను. ఎయిర్‌ఫోర్స్‌లో చేరే ప్రతీ ఒక్కరికి ఇదే విధమైన బాధ్యతాయుత ప్రవర్తన అలవడుతుంది" అని వ్యోమగామి శుభాంశు శుక్లా చెప్పారు.

**దేవుడికి, పైలట్‌కు మధ్యనున్న తేడా ఏమిటో తెలుసా?!**

"నేను యాక్సియం- 4 మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లాను. మా మిషన్‌కు కమాండర్‌గా పెగ్గీ విట్సన్ ఉన్నారు. అంతరిక్షంలో ఏకంగా 695 రోజుల పాటు గడిపిన రికార్డు ఆమెకు ఉంది. నేను ఒకసారి ఆమెతో సరదాగా మాట్లాడుతూ, దేవుడికి, పైలట్‌కు మధ్యనున్న తేడా ఏమిటో తెలుసా? అని అడిగాను. ఆమె తెలియదు అని చెప్పింది. తాను పైలట్ అని దేవుడు అనుకోడు అని ఆమెకు ఆన్సర్ ఇచ్చాను" అని శుభాంశు శుక్లా వివరించారు.

**గగన్ యాత్రీలను చూసి భారత్ గర్విస్తోంది : రాజ్‌నాథ్**

గగన్ యాన్ మిషన్‌కు వెళ్లనున్న నలుగురు గగన్ యాత్రీలు భారతదేశానికే గర్వకారణమని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. ఇందుకోసం వారు చాలా కఠినమైన శిక్షణను పొందారని చెప్పారు. అంతరిక్ష అన్వేషణలో భారత్ పెట్టుకున్న లక్ష్యాల సాకారంలో ఈ గగన్ యాత్రీలు కీలక పాత్ర పోషించబోతున్నారని ఆయన తెలిపారు. గగన్ యాత్రీల టీమ్‌లోని శుభాంశు శుక్లా, పీవీ నాయర్, అజిత్ క్రిష్ణన్, అంగద్ ప్రతాప్ భారతమాత ముద్దుబిడ్డలని, వారిని చూసి గర్విస్తున్నామని రాజ్‌నాథ్ చెప్పారు. యాక్సియం-4 మిషన్‌ను ముగించుకొని ఆగస్టు 17న భారత్‌కు తిరిగొచ్చిన శుభాంశు శుక్లాకు యావత్ భారతదేశం ఘన స్వాగతం పలికిందన్నారు. భారత్ చేపట్టబోయే గగన్ యాన్ మిషన్ అనేది ఆత్మనిర్భర్ భారత్ ప్రస్థానంలో కొత్త అధ్యాయం లాంటిదని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా ప్రపంచంలోని ప్రధాన అంతరిక్ష శక్తుల సరసన నిలిచేందుకు భారత్ గొప్ప క్రతువు చేయబోతోందని చెప్పారు. ఈ మిషన్ కోసం రత్నాల్లాంటి నలుగురు భారతీయ వ్యోమగాములు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. 40 ఏళ్ల క్రితం భారతీయ వ్యోమగామి రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి అడుగుపెట్టారని, మళ్లీ ఇప్పుడు శుభాంశు శుక్లా ఆ ఘనతను సొంతం చేసుకున్నారని కొనియాడారు.

# గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గణేశ్, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్(ఫ్రీ కరంట్) ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అనుమతి తీసుకున్న వినాయక మండపాలకు ఉచిత విద్యుత్‌ను అందించనున్నారు. ఈనెల 27వ తేదీ నుంచి గణేశ్ ఉత్సవాలు ప్రారంభం కానున్న విషయం విదితమే. మరోవైపు హైదరాబాద్ నగరంలో గణేశ్ మండపాల ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రాముఖ్యత పొందిన ఖైరతాబాద్ గణనాథుడిని విగ్రహ నిర్మాణం చివరి దశకు చేరుకుంది.

గణేశ్ మండప నిర్వాహకులకు పోలీసుల సూచనలు : రాష్ట్రంలో వినాయక చవితి సందడి మొదలైంది. మండపాల ఏర్పాటు, బొజ్జ గణపయ్య విగ్రహాల తరలింపు ప్రక్రియ ఊపందుకుంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ పోలీసులు వినాయక మండపాల నిర్వాహకులకు పలు కీలక నిబంధనలు, హెచ్చరికలను జారీ చేశారు. విగ్రహాల తరలింపు, వినాయక మండపాల ఏర్పాటు, నవరాత్రుల నిర్వహణ, నిమజ్జనం తదితర సమయాల్లో కచ్చితంగా పాటించాల్సిన పలు జాగ్రత్తలను, నియమాలను సూచించారు.

ఈ నిబంధనలు తప్పనిసరి :

గణేశ్ మండపం ఏర్పాటు కోసం ఆన్‌లైన్‌లో పర్మిషన్ తప్పనిసరి. మండపాల కమిటీలు తప్పనిసరిగా పర్మిషన్ కోసం https://policeportal.tspolice.gov.in/index.htm అప్లై చేసుకొని అనుమతి పొందాల్సి ఉంటుంది.

విద్యుత్ కనెక్షన్ కోసం డీడీ(డిమాండ్ డ్రాఫ్ట్) కట్టండి. విద్యుత్‌శాఖ అధికారుల అనుమతి తీసుకోండి.

గణేశ్ మండపాల నిర్మాణ పనులు నిపుణులకు అప్పగించండి. కరెంట్ పనులు సొంతంగా చేయొద్దు.

రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయొద్దు. ప్రజలకు అసౌకర్యం ఎట్టిపరిస్థితుల్లో కలిగించొద్దు.

డీజే సౌండ్ బాక్స్‌లకు అస్సలు అనుమతిలేదు. రాత్రి 10గంటల తర్వాత మైక్?ను వాడొద్దు.

మైక్‌లు వినియోగించేటప్పుడు సౌండ్ లెవెల్స్ ప్రభుత్వ రూల్స్? మేరకే ఉండాలి.

మండపాల వద్ద నిఘా నేత్రాలు(సీసీ కెమెరాలు) ఏర్పాటు చేయండి.

**మరికొన్ని సూచనలు : -**

అగ్నిమాపకశాఖ నిబంధనలు పాటించాలి.

వర్షాలను దృష్టిలో పెట్టుకొని మండపాలు, ఇతర ఏర్పాట్లను చేసుకోవాలి.

భక్తుల తాకిడికి తగినట్లుగా మండపాల వద్ద ఏర్పాట్లు చేసుకోవడం తప్పనిసరి.



వెహికల్స్? పార్క్ చేసుకొనేందుకు ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్?నకు ఆటంకం కలిగించొద్దు.

భక్తులను గైడ్ చేసేలా కొంతమంది వాలంటీర్లను నియమించండి. ముఖ్యంగాక్యూలైన్లు, ట్రాఫిక్, నియంత్రించేందుకు.

పాయింట్ బుక్?ను ఏర్పాటు చేయాలి. గణేశ్ మండప నిర్వాహకుల కమిటీ సభ్యుల పూర్తి వివరాలు (పేరు, తండ్రిపేరు, మొబైల్? నంబర్, చిరునామా), కమిటీ ప్రెసిడెంట్/కన్వీనర్/సెక్రటరీ ఎవరో స్పష్టంగా వివరాలు రాయాలి)

అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై వెంటనే పోలీసులకు, ఠాణాకు సమాచారం ఇవ్వండి.

వినాయక విగ్రహం నిమజ్జనం కోసం ప్రభుత్వం/జీహెచ్ఎంసీ/పోలీస్ శాఖ సూచించిన అధికారిక నిమజ్జన స్థలాలు మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది.

పోలీస్ ఇచ్చిన అనుమతి పత్రం మండపంలో కనబడేలా ప్రదర్శించాలి.

**నవరాత్రి మండపాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు :**

అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించండి.

విద్యుత్ కనెక్షన్ల విషయంలో అప్రమత్తంగా ఉండండి.

చిన్నారులకు అందే విధంగా వైర్లను ఏర్పాటు చేయొద్దు.

స్థానికులు, సత్ప్రవర్తన కలిగిన వారిని మాత్రమే వాలంటీర్లుగా నియమించుకోవాలి.

వాలంటీర్లకు ఐడీ కార్డులు ఉండేవిధంగా చూసుకోవాలి. రాత్రిపూట కూడా వాలంటీర్లను మండపం వద్దే ఉండేలా ఏర్పాటు చేసుకోండి.

తనిఖీ చేసిన తర్వాత మాత్రమే భక్తుల్ని మండపంలోకి అనుమతించాలి.

**ఉత్సవ నిర్వాహకులకు సూచనలు :**

మండపాల వద్ద ఎలాంటి టపాకాయలు, బాణాసంచా సామగ్రి ఉంచొద్దు.

మండపంలో ఎమర్జెన్సీ లైట్?ను అందుబాటులో ఉంచుకోండి.

జనరేటర్ వాడితే ఆయిల్?ను మండపం సమీపంలో నిల్వ చేయొద్దు.

మండపం వద్ద సాంస్కృతిక కార్యక్రమాల సమయంలో భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలి.

అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే వస్తువులను మండపం సమీపంలో ఉంచొద్దు.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్లను నిర్ణీత డెసిబెల్స్ వరకు మాత్రమే వాడాలి.

హాస్పిటల్స్, విద్యాలయాలకు సమీపంలోని మండపాలు సౌండ్‌సిస్టమ్ విషయంలో నిబంధనలను పాటించాలి.

నిమజ్జనం కోసం కేటాయించిన రూట్‌లోనే వెళ్లాల్సి ఉంటుంది.

**విగ్రహాల తరలింపులో జాగ్రత్తలు :**

ట్రాఫిక్ రద్దీగా ఉండే సమయంలో విగ్రహాలు తరలించొద్దు.

రద్దీ తక్కువగా ఉన్నప్పుడే తరలించండి.

విగ్రహం ఎత్తు ఆధారంగా ముందుగానే రూట్ ఎంచుకోండి.

నిమజ్జనం రోజు నిపుణులైన డ్రైవర్లను నియమించుకోండి. చిన్న వాహనాల్లో భారీ విగ్రహాలను తరలించొద్దు.

పిల్లలను విగ్రహాల తరలింపు కోసం తీసుకెళ్లొద్దు.

కరెంట్ వైర్ల విషయంలో జాగ్రత్త. భారీ విగ్రహాలను వాహనంలో పెట్టేందుకు క్రేన్‌లను ఉపయోగించండి.

# బీసీ కోటాకు న్యాయమెలా?

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉన్న అవకాశాలపై న్యాయకోవిదుల సలహా కోరేందుకు మంత్రుల కమిటీ సోమవారం ఢిల్లీకి వెళ్లనుంది. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీ.. ఢిల్లీలో జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని సంప్రదించనుంది. ఆయనతోపాటు ఢిల్లీలోని ప్రముఖ న్యాయ కోవిదుల అభిప్రాయాలనూ తీసుకోనుంది. ఆదివారం ప్రజాభవన్‌లో సమావేశమైన మంత్రుల కమిటీ.. ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయకోవిదులు, రాజ్యాంగ నిపుణులను సంప్రదించేందుకు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్కతో కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కమిటీ.. న్యాయకోవిదులతో సంప్రదింపుల ప్రక్రియను మంగళవారం కల్లా పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆదివారం ప్రజాభవన్‌లో కమిటీ సమావేశమై.. రిజర్వేషన్ల విషయంలో వివిధ కోర్టులు ఇచ్చిన తీర్పులు ఎలా ఉన్నాయి? ఇతర రాష్ట్రాల్లో రిజర్వేషన్లను ఏ విధంగా అమలు చేస్తున్నారు? వంటి అంశాలను ప్రాథమికంగా పరిశీలించింది. న్యాయపరంగా వివాదాలు రాకుండా.. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42వ రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న మార్గాలపై అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి అభిప్రాయాన్ని మంత్రులు తెలుసుకున్నారు. విస్తృత అభిప్రాయ సేకరణకుగాను జాతీయ స్థాయిలో ప్రముఖ న్యాయ కోవిదులు,రాజ్యాంగ నిపుణుల అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించారు.

**బిహార్ టూర్.. వయా ఢిల్లీ..**

రాష్ట్రంలో చేపట్టిన కులగణన సర్వే నివేదికను అధ్యయనం చేసి.. సూచనలు చేసేందుకు ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ చైర్మన్, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి అయిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి అభిప్రాయాన్ని సోమవారం తీసుకోవాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది. ఆయనతోపాటు ప్రముఖ న్యాయవాది, రాజ్యసభ సభ్యుడు అభిషేక్ మనుసింఘ్వీ సలహా కూడా తీసుకోనున్నారు. ప్రస్తుతం ఉప రాష్ట్రపతి ఎన్నికల ప్రచారంలో ఉన్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి.. సోమవారం ఢిల్లీకి వెళుతున్నారు. దీంతో శ్రీధర్‌బాబు మినహా మంత్రుల కమిటీ సభ్యులు కూడా ఢిల్లీకి వెళ్లనున్నారు. అక్కడే జస్టిస్ సుదర్శన్‌రెడ్డితోపాటు ఇతర న్యాయ కోవిదులనూ కలిసి అభిప్రాయం తీసుకోనున్నారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి కూడా సోమవారం మధ్యాహ్నం ఢిల్లీకి వెళుతున్నారు. మంగళవారం ఢిల్లీ నుంచి బిహార్ రాజధాని పట్నాకు చేరుకుంటారు. 'ఓటు చోరీ' అంశంపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రస్తుతం బిహార్‌లో చేస్తున్న పాదయాత్రలో రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. రేవంత్‌తోపాటు రాష్ట్ర మంత్రులు, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఇతర ముఖ్య నాయకులూ పాల్గొననున్నారు. ఢిల్లీ మీదుగా బిహార్‌కు చేరుకోనున్నారు. కాగా, సోమవారం స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించేందుకు జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, అభిషేక్ మనుసింఘ్వీతో మంత్రుల కమిటీ భేటీలో సీఎం రేవంత్ కూడా పాల్గొనే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# మన మేధస్సు.. మన కోసం!

-మొదటిపేజీ తరువాయి

పరిశోధన, ఆవిష్కరణలు, స్కిల్ వర్సిటీలతో కలిపే ప్రయత్నం చేస్తామన్నారు. గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో జరుగుతున్న ఆసియా–ఫసిఫిక్ బయో డిజైన్ ఇన్నొవేషన్–2025 సదస్సును ప్రారంభించడానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్లు, పరిశోధకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. బయో డిజైన్‌ను ఉపయోగించి వైద్య ఉత్పత్తులలో ఆవిష్కరణలపై ఇక్కడ చర్చించడం సంతోషంగా ఉందన్నారు. దేవుడు గొప్ప డిజైనర్ అని, ప్రకృతి అత్యుత్తమ టీచర్ అని, కానీ.. మనం మంచి విద్యార్థులుగా ఉంటున్నామా అనేదే ప్రశ్న అని అన్నారు. ప్రకృతిని పరిశీలించడంతోపాటు దాని నుంచి నేర్చుకుంటే వెనక్కి తిరిగి చూడాల్సిన అవసరం రాదన్నారు. బయో డిజైన్‌కు సంబంధించి కృత్రిమ మేధస్సు దీనికి చక్కటి ఉదాహరణగా పేర్కొన్నారు. మనుషులు కృత్రిమ మెదడును రూపొందించడానికి మానవ మెదడు ఉపయోగిస్తున్నారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్–2047 లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. భారతదేశపు లైఫ్ సైన్సెస్, మెడికల్ డివైజెస్, టెక్నాలజీ రంగాలకు కేంద్రంగా తెలంగాణ వెలుగొందుతోందని, సాంకేతిక రంగాన్ని అత్యంత కీలకంగా తాము భావిస్తున్నామని వివరించారు. ఫార్మా, ఐటీ, బయోటెక్, లైఫ్‌సైన్సెస్, మెడికల్ టెక్నాలజీలకు నిలయంగా హైదరాబాద్ వెలుగొందుతోందని, ఈ రంగాల్లో తయారీ నుంచి ఆవిష్కరణల వరకూ మనం ఎదిగామని అన్నారు.

**సుల్తాన్‌పూర్‌లో మెడికల్ డివైజెస్ పార్క్..**

దేశంలో అతి పెద్ద మెడికల్ డివైజెస్ పార్క్‌ను తాము సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ తెలిపారు. అక్కడ పరిశోధన, ప్రొటోటైపింగ్, టెస్టింగ్, తయారీకి సంబంధించి అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్నాయని అన్నారు. దాదాపు 60 కంపెనీలు అక్కడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. డయాగ్నస్టిక్ డివైజెస్, ఇమేజింగ్ టెక్నాలజీస్, ఇంప్లాంట్స్, సర్జికల్ ఎక్విపమెంట్స్, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్ విభాగాల్లో పెట్టుబడులు అధికంగా వస్తున్నాయని వివరించారు. అంతర్జాతీయ కంపెనీలతోపాటు స్థానిక స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు ఈ రంగాలలో చక్కగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని ప్రశంసించారు. హైదరాబాద్‌ను ఇవి వినూత్న స్థానంలో నిలుపుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో నైపుణ్యంతో కూడిన మానవ వనరులున్నాయని, చక్కటి విద్యాసంస్థలు, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, విద్య–పరిశ్రమ భాగస్వామ్యాలు దీనికి తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు. సామాన్య భారతీయుల సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఈ తరహా సదస్సులను ఏర్పాటు చేయడంతోపాటు పరిశోధనలు చేస్తున్న ఏఐజీని, డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డిని అభినందిస్తున్నట్లు తెలిపారు.

**బయో డిజైన్‌కు కేంద్రంగా హైదరాబాద్..**

దేశంలో బయో డిజైన్‌కు కేంద్రంగా హైదరాబాద్ నిలవనుందని ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అల్పాదాయ వర్గాలకు సైతం మెరుగైన ఆరోగ్య సేవలందించే అవకాశం బయో డిజైన్ ఉత్పత్తులతో కలుగుతుందన్నారు. హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ జీవీ రావు.. భారత్ బయోడిజైన్ విజన్ డాక్యుమెంట్ గురించి వివరించారు. ఏఐ మెడ్‌టెక్ అలయెన్స్‌తో కలిసి ఏఐజీ హాస్పిటల్స్ 'ఇన్నోవేటింగ్ ఫర్ భారత్ బయోడిజైన్ బ్లూ ప్రింట్' పేరిట ఈ డాక్యుమెంట్‌ను రూపొందించిందన్నారు. కాగా, బయో డిజైన్ పరంగా అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన 10 మంది నిపుణులు హైదరాబాద్‌కు వచ్చారని ఏఐఎం ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాకేశ్ కల్పల చెప్పారు.

## సుధాకర్‌రెడ్డికి తుది వీడ్కోలు

-మొదటిపేజీ తరువాయి

భౌతిక కాయానికి పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం సుధాకర్‌రెడ్డి భౌతిక కాయాన్ని గాంధీ వైద్య కళాశాలకు అప్పగించేందుకు అంతిమ యాత్ర మొదలైంది. ఇందులో భాగంగా హిమాయత్‌నగర్ వై జంక్షన్ వరకు పోలీసుల మార్చ్ సాగింది. అక్కడి నుంచి రెడ్ వాలంటీర్లు కవాతు చేశారు. నారాయణగూడ చౌరస్తా, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, ముషీరాబాద్ మీదుగా యాత్ర సాగింది. సాయంత్రం 4.45 గంటలకు సురవరం భౌతిక కాయాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించారు. ఈ సందర్భంగా విప్లవ జోహార్లు అంటూ కార్యకర్తలు పాటలు పాడుతూ సుధాకర్‌రెడ్డికి కడసారి వీడ్కోలు పలికారు.

**రేవంత్, చంద్రబాబు నివాళి..**

సీపీఐ దిగ్గజ నేత సురవరం సుధాకర్ రెడ్డి పేరును శాశ్వతంగా గుర్తుండేలా చేస్తామని, ఈ మేరకు క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలకు ఆదర్శంగా నిలిచిన వారిని తమ ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. మఖ్దూం భవన్‌లో సుధాకర్‌రెడ్డి భౌతిక కాయానికి రేవంత్ నివాళులు అర్పించారు. సురవరం మృతి సీపీఐకి, దేశానికి తీరని లోటని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సుధాకర్‌రెడ్డి భౌతిక కాయానికి చంద్రబాబు అంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సురవరంతో తనకు సుదీర్ఘ స్నేహం ఉందని చంద్రబాబు తెలిపారు. ఆయనకు అనేక ఉద్యమాలు నడిపిన అనుభవం ఉందని అన్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు సురవరం భౌతిక కాయానికి నివాళులు అర్పించి, సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సురవరం మా తొలి ప్రొఫెసర్

గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిర

సుధాకర్ రెడ్డి భౌతిక కాయాన్ని వైద్య కళాశాలకు అప్పగించడం స్ఫూర్తిదాయకం. ఆయన గాంధీ కళాశాల విద్యార్థులకు తొలి అనాటమీ ప్రొఫెసర్ అవుతారు. ఆయన శరీరం ద్వారా ఎంతో మంది విద్యార్థులు వైద్య శాస్త్రాన్ని నేర్చుకుంటారు. ఆయన కుటుంబ సభ్యులు, సీపీఐ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు.

## బై ఎలక్షన్లతో కాంగ్రెస్‌కు బైబై

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపురం రాజు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.2.80 లక్షల కోట్ల అప్పుచేసి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు గడవకముందే రూ.2.20 లక్షల కోట్ల అప్పుచేసి ఒక్క మంచిపని కూడా చేయలేదని విమర్శించారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌ను మహా నగరంగా తీర్చిదిద్దామని చెప్పారు. కరోనా సమయంలో ఏడాదిపాటు ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా ఆదాయం రాకపోయినా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆగకుండా కొనసాగించామని తెలిపారు. ఇప్పుడు 20 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుతో 42 ప్లైఓవర్లు, నాలుగు అత్యాధునిక ఆస్పత్రులు, 36 మురుగునీటి శుద్ధి కేంద్రాలు నిర్మించిందని వెల్లడించారు. రేవంత్ ప్రభుత్వం ఒక్క కొత్త వంతెన గానీ మోరీని గానీ నిర్మించిందా? అని ప్రశ్నించారు.

**హైడ్రా అరాచకంతో హైదరాబాద్ అతలాకుతలం**

కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన హైడ్రావల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుప్పకూలిందని కేటీఆర్ విమర్శించారు. హైడ్రా అరాచకాలతో నగరమంతా అతలాకుతలమైందని ఆరోపించారు. దుర్గంచెరువులో కాంగ్రెస్ హయాయిలో సీఎం రేవంత్‌రెడ్డి అన్న తిరుపతిరెడ్డి అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా? అని సవాల్ చేశారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా.. పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. 20 నెలల్లో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తాము ఏ పార్టీలో ఉన్నామో కూడా చెప్పుకోలేకపోతున్నారని, ఒకవేళ బీఆర్ఎస్ పార్టీలో ఉంటే ఈ కార్యక్రమానికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రోజాదేవి రంగారావు, సింధూ ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీవీవీపీలో క్యాడర్స్‌ను తగ్గించవద్దు

**ఆస్కీ సిఫారసులను సవరించాలి**

**వైద్య ఉద్యోగుల ఐక్య వేదిక డిమాండ్**

హైదరాబాద్

తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని జిల్లా, ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ కేంద్రాలు, మాతాశిశు సంరక్షణ కేంద్రాల్లో ఉద్యోగుల సంఖ్య నిర్ధారణ, సెకండరీ హెల్త్ కేర్ సర్వీసెస్‌గా మార్చడం కోసం ఏర్పాటైన ఆస్కీ (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా) సిఫారసులు ఉద్యోగుల్లో ఆందోళన రేపేలా ఉన్నాయని వైద్య ఉద్యోగుల ఐక్య వేదిక ఓ ప్రకటన విడుదల చేసింది. టీవీవీపీలో క్యాడర్స్‌ను తగ్గించవద్దని పేర్కొంది. 'టీవీవీపీలో ప్రస్తుతమున్న 117 క్యాడర్స్‌ను 81కు కుదించాలని.. 36 క్యాడర్స్‌కు చెందిన ఉద్యోగాలను ఎత్తేయాలని.. ప్రస్తుతమున్న 12,589 మంది ఉద్యోగులను 11,662కు కుదించాలని అస్కీ నివేదికలో పేర్కొంది. ఈ సిఫారసులను వెంటనే సవరించాలి' అని ఐక్య వేదిక చైర్మన్ ఎంఎస్ మూర్తి, కన్వీనర్ పరబ్ కుమార్ సర్కారును డిమాండ్ చేశారు.

## 'సినీ పరిశ్రమకు పూర్తి సహకారం అందిస్తాం'

హైదరాబాద్

అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమను ఉంచడమే తన ధ్యేయమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇవాళ(ఆదివారం) జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డితో తెలుగు సినిమా నిర్మాతలు, దర్శకులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. సినిమా పరిశ్రమలో పని వాతావరణం బాగా ఉండాలి.సినిమా కార్మికులను కూడా పిలిచి మాట్లాడుతా.ప్రభుత్వం నుంచి సినిమా పరిశ్రమ కు పూర్తి సహకారం ఉంటుంది. పరిశ్రమలోకి కొత్త గా వచ్చే వారికి నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలి. పరిశ్రమలో వివిధ అంశాల్లో నైపుణ్యాల పెంపు కోసం ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. స్కిల్ యూనివర్సిటీ లో సినిమా పరిశ్రమ కోసం కావాల్సిన ఏర్పాట్లు చేస్తాం. తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లింది. తెలంగాణలో ముఖ్యమైన పరిశ్రమ సినిమా పరిశ్రమ. పరిశ్రమలో వివాదం వద్దనే కార్మికుల సమ్మె విరమణకు చొరవ చూపించాను. పరిశ్రమలో నిర్మాతలు,కార్మికుల అంశంలో సంస్కరణలు అవసరం. కార్మికుల విషయంలో నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలి. నిర్మాతలు,కార్మికులు,ప్రభుత్వం కలిసి ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుంది. సినీ కార్మికులను,నిర్మాతలను కూడా మా ప్రభుత్వం కాపాడుకుంటుంది. సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరం. పరిశ్రమకు ఏం కావాలో ఒక కొత్త పుస్తకాన్ని రాసుకుందాం. పరిశ్రమలో వ్యవస్థలను నియంత్రిస్తామంటే ప్రభుత్వం సహించదు. అందరూ చట్ట పరిధిలో పని చేయాల్సిందే. పరిశ్రమ విషయంలో నేను న్యూట్రల్‌గా ఉంటా. హైదరాబాద్‌లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణ కూడా జరుగుతోంది.తెలుగు సినిమాల చిత్రీకరణ ఎక్కువ గా రాష్ట్రంలోనే జరిగేలా చూడాలి. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమ ను ఉంచడమే నా ధ్యేయం' అని వ్యాఖ్యానించారు.

బిజినెస్

### మొరాయించిన ఎయిర్‌టెల్ సేవలు..
### కంపెనీపై యూజర్ల ఆగ్రహం..!

భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ మరోసారి మొరాయించింది. ఈ సారి బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ సహా పలు కీలక నగరాల్లో ప్రభావం కనిపించింది. ఈ నెల 8న ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్ నిలిచిపోయిన విషయం తెలిసిందే. దాంతో కాల్స్, ఎస్ఎంఎస్, ఇంటర్‌నెట్ సేవలు స్తంభించాయి. డౌన్‌డెటెక్టర్ నుంచి వచ్చిన డేటా ప్రకారం.. మధ్యాహ్నం 12:15 గంటల ప్రాంతంలో ఫిర్యాదులు వచ్చాయి. 7,100 మందికి పైగా వినియోగదారులు ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ పనిచేయడం లేదని పేర్కొన్నారు. ఎయిర్‌టెల్ కస్టమర్ సపోర్ట్ హ్యాండిల్ ఎయిర్‌టెల్ కేర్స్ 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. 'తాత్కాలిక కనెక్టివిటీ సమస్య'గా పేర్కొంది. సమస్యను గంటలోగా పరిష్కారమవుతుందని పేర్కొంది. యూజర్లు తమ మొబైల్స్‌ను రీ స్టార్ట్ చేయాలని కంపెనీ సూచించింది. ఎయిర్ ట్వీట్‌లో 'ఈ అసౌకర్యానికి మమ్మల్ని క్షమించండి. ఈ సమస్య తాత్కాలిక కనెక్టివిటీ అంతరాయం కారణంగా జరుగుతుంది. దాదాపు ఒక గంటలో పరిష్కారమవుతుంది. మీ మొబైల్‌ను ఒకసారి రీస్టార్ట్ చేయండి' అని పేర్కొంది. నెట్‌వర్క్‌లో అంతరాయంపై సోషల్ మీడియా వేదికగా యూజర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఈ రోజు బెంగళూరులో ఎయిర్‌టెల్ ఇంటర్‌నెట్ నిలిచిపోయింది. కంపెనీ వినియోగదారులకు ముందుగానే తెలియజేయకూడదా?' అంటూ ఓ యూజర్ ప్రశ్నించాడు. మరొక యూజర్ 'గత 6 గంటలుగా ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ సేవలు నిలిచిపోయాయి. కాల్స్ రావడం లేదు. ఇంటర్నెట్ కూడా స్తంభించింది. కస్టమర్ కేర్ నుంచి కూడా స్పందన లేదు. దీనిపై %u=ూ×% చర్య తీసుకోవాలి' అంటూ డిమాండ్ చేశాడు.

## అనిల్ అంబానీకి పెరుగుతున్న కష్టాలు..!
# ఫ్రాడ్‌గా ప్రకటించిన బ్యాంక్ ఆఫ్ ఇండియా!




పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి కష్టాలు పెరుగుతున్నాయి. దివాళా తీసిన రియలన్స్ కమ్యూనికేషన్ అకౌంట్లను ఎస్‌బీఐ బ్యాంక్ ఫ్రాడ్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా బ్యాంక్ ఆఫ్ ఇండియా సైతం కంపెనీ అకౌంట్స్ మోసపూరితమని ప్రకటించింది. ఇందులో మాజీ డైరెక్టర్, పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ పేరు సైతం ఈ కేసులో చేర్చింది. రెగ్యులేటరీ ఫైలింగ్స్ ప్రకారం.. బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఈ రుణ ఖాతాను మోసపూరితంగా ప్రకటించింది. 2016లో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపించింది. ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆగస్టు 2016లో రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు మూలధనం, నిర్వహణ వ్యయాన్ని అవసరాలను తీర్చడానికి రూ.700 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. ఆర్‌కామ్, రిలయన్స్ టెలికామ్, అంబానీ అకౌంట్లను ఫ్రాడ్ అకౌంట్లుగా నిర్ధారించింది. మంజూరు చేసిన రుణాలను ఇతర మార్గాలకు మళ్లించడం, నిబంధనలు పాటించలేదని పేర్కొంది. ఈ కంపెనీతో సంబంధాలు ఉన్న కొంత మందికి నోటీసులు పంపించినట్లు చెప్పింది. ఈ మేరకు ఆగస్టు 22, 2025 రోజున ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో రిలయన్స్ కమ్యూనికేషన్స్ వెల్లడించింది. ఆగస్టు 8వ తేదీన తమకు నోటీసులు అందినట్లు తెలిపింది. నోటీసుల ప్రకారం.. రూ.724.78 కోట్ల రుణాలకు సంబంధించి రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ లోన్ అకౌంట్లు, అనిల్ ధీరూభాయ్ అంబానీ, మంజారి ఆశిష్ కాకెర్‌లను ఫ్రాడ్‌గా పేర్కొంది. 2017, జూన్ 30 నాటికే నిరర్థక ఆస్తులుగా నిర్ణయం తీసుకున్నారని.. ఈ విషయంపై రుణ గ్రహీతలు, గ్యారెంటీ ఇచ్చిన వారికి సమాచారం అందిస్తూ వచ్చామని.. అయినప్పటికీ ఆ విషయాన్ని వారు పట్టించుకోలేదని పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది జూన్‌లో ఎస్‌బీఐ సైతం అకౌంట్లను మోసపూరితమని ప్రకటించిన విషయం తెలిసిందే. రుణాల నిబంధనలు ఉల్లంఘించడం ద్వారా బ్యాంకు నిధులను దుర్వినియోగం చేసినట్లుగా ఆరోపణలు వచ్చాయి. ఎస్‌బీఐ ఫిర్యాదు మేరకు సీబీఐ శనివారం రిలయన్స్ కమ్యూనికేషన్, అంబానీ నివాసానికి సంబంధించిన ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించింది. ఆసియాలోనే ధనవంతుడైన ముకేశ్ అంబానీ తమ్ముడైన అనిల్ అంబానీపై ఎస్‌బీఐని మోసం చేశారన్న ఫిర్యాదు అందిందని పేర్కొంది. అనిల్ అంబానీ ప్రతినిధి వివరణ ఆరోపణలను ఖండించారు. ఎస్‌బీఐ దాఖలు చేసిన ఫిర్యాదు పది సంవత్సరాల కంటే పాత విషయాలకు సంబంధించిందని.. ఆ సమయంలో అంబానీ కంపెనీకి నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారని.. కంపెనీ రోజువారీ నిర్వహణలో ఎలాంటి పాత్రలేదని పేర్కొన్నారు. అయితే, రిలయన్స్ కమ్యూనికేషన్స్ కంపెనీకి ఎస్‌బీఐ రూ. 2,227.64 కోట్లు రుణాలు ఇచ్చింది. 2016 ఆగస్టు 26 నుంచి వడ్డీ, ఖర్చులు అదనం కాగా.. రూ.786.52 కోట్ల బ్యాంక్ గ్యారెంటీ సైతం ఉన్నది. ఈ క్రమంలో ఆ కంపెనీని, ప్రమోటర్ అనిల్ అంబానీ అకౌంట్లను ఫ్రాడ్‌గా ఎస్‌బీఐ ప్రకటించింది.

# ఆన్‌లైన్ గేమింగ్ నుంచి ఆర్థిక సేవల వైపు.. డ్రీమ్11 కొత్త బిజినెస్

దేశంలో ఆన్‌లైన్ మనీ ఆధారిత గేమింగ్‌పై నిషేధం పడింది. దీంతో అనేక గేమింగ్ సంస్థలు కొత్త మార్గాలను వెతుకుతున్నాయి. ఈ క్రమంలోనే డ్రీమ్11 ఇప్పుడు కొత్త బిజినెస్ ప్రారంభించేందుకు సిద్ధమైంది. చాలా మందికి డ్రీమ్11 ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ గురించి తెలిసే ఉంటుంది. ఇప్పుడు ఈ సంస్థ కొత్త రంగంలోకి అడుగుపెడుతోంది. ఎందుకంటే ఆన్‌లైన్ గేమింగ్‌పై ప్రభుత్వం నిషేధం విధించిన తర్వాత, డ్రీమ్11 మాతృ సంస్థ డ్రీమ్ స్పోర్ట్స్ ఇప్పుడు ఆర్థిక సేవల రంగంలోకి ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో డ్రీమ్ మనీ పేరుతో కొత్త యాప్‌తో వచ్చేస్తోంది.

**కొత్త ప్రయాణం**

డ్రీమ్ 11 స్పోర్ట్స్ భారతదేశంలో మనీ ఆధారిత ఆన్‌లైన్ గేమ్‌లలో కీలకంగా ఉండేది. కానీ, ప్రభుత్వం డబ్బు ఆధారిత ఆన్‌లైన్ గేమ్‌లపై నిషేధం విధించడంతో, వాళ్లు ఆ గేమ్‌లను మూసివేయాల్సి వచ్చింది. అయినా, డ్రీమ్ స్పోర్ట్స్ అక్కడితో ఆగిపోకుండా కొత్త బిజినెస్ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఈ యాప్ గత కొన్ని నెలలుగా పైలట్ ప్రాజెక్ట్‌గా నడుస్తోంది. ఇంకా అధికారికంగా లాంచ్ కాలేదు. గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఈ యాప్‌లో చిన్న మొత్తం రూ.10 నుంచి బంగారం కొనుగోలు చేయొచ్చు. రూ.1,000 నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. అంటే, ఇది ఒక సరికొత్త ఆర్థిక సేవల ప్లాట్‌ఫామ్‌గా రూపొందుతోందని చెప్పవచ్చు.

**డ్రీమ్ సూట్ ఫైనాన్స్**

డ్రీమ్ మనీ యాప్‌ని డ్రీమ్ స్పోర్ట్స్‌లో ఒక భాగమైన డ్రీమ్‌సూట్ అనే యూనిట్ అభివృద్ధి చేస్తోంది. డ్రీమ్‌సూట్ వెబ్‌సైట్‌లో వాళ్లు చెప్పిన ప్రకారం, త్వరలోనే సజావుగా ఆర్థిక సేవలు అందించే ప్లాట్‌ఫామ్‌ని లాంచ్ చేయబోతున్నారు. అంటే, డ్రీమ్11 ఇప్పుడు గేమింగ్ నుంచి ఫైనాన్షియల్ సర్వీసెస్ వైపు మళ్లుతోందని స్పష్టమవుతోంది. ఈ కొత్త వెంచర్ ద్వారా డ్రీమ్ స్పోర్ట్స్ సామాన్యులకు సులువైన ఆర్థిక సేవలను అందించాలని చూస్తోంది. బంగారం కొనుగోలు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు వంటి సేవలతో యూజర్లకు స్మార్ట్ నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించాలని భావిస్తోంది.

**ఇంకా ఏం చేస్తోంది?**

డ్రీమ్ స్పోర్ట్స్ కేవలం డ్రీమ్11 గేమింగ్ ప్లాట్‌ఫామ్‌కే పరిమితం కాదు. వాళ్లు ఇప్పటికే ఎన్నో రంగాల్లో తమ వ్యాపారాన్ని విస్తరించింది. వాటిలో స్పోర్ట్స్ ఎక్స్‌పీరియన్స్, ట్రావెల్ ప్లాట్‌ఫామ్, స్పోర్ట్స్ ఈవెంట్ టికెటింగ్, వ్యాపార సేవలు, గేమ్ డెవలప్‌మెంట్ యూనిట్ ఉన్నాయి. దీంతోపాటు లాభాపేక్ష రహిత సంస్థ, సామాజిక సేవల కోసం కూడా పనిచేస్తోంది. ఈ విధంగా డ్రీమ్ స్పోర్ట్స్ ఒక్క గేమింగ్‌కే కాకుండా, వివిధ రంగాల్లో తమ వ్యాపారాన్ని విస్తరిస్తోంది. ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం డ్రీమ్ స్పోర్ట్స్‌కి ఒక పెద్ద షాక్ ఇచ్చినా, మరో వ్యాపారం పేరుతో కస్టమర్లకు సేవలను అందించేందుకు సిద్ధమవుతోంది.




## ప్రభావం చూపని బౌలర్లు..
# టీమిండియాపై ఆస్ట్రేలియా ఘన విజయం

బ్రిస్బేన్ వేదికగా భారత ఏ మహిళల జట్టుతో జరిగిన ఏకైక అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఏ మహిళల జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌ల్లో ఇరు జట్లు సమాంతరంగా నిలిచినా, రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా పైచేయి సాధించి, గెలుపు సొంతం చేసుకుంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 299 పరుగులకు ఆలౌట్ కాగా.. ఆస్ట్రేలియా 305 పరుగులు చేసింది. 6 పరుగులు వెనుకపడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ 286 పరుగులకు ఆలౌటై, ఆసీస్ ముందు 281 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఛేదనలో బ్యాటర్లంతా తలో చేయడంతో ఆసీస్ 85.3 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. రేచల్ ట్రెనామన్ (64), మ్యాడీ డ్రేక్ (68), అనిక లియారాయ్డ్ (72) అర్ధ సెంచరీలతో సత్తా చాటగా.. కెప్టెన్ తహిల విల్సన్ (46) ఓ మోస్తరు స్కోర్ చేసింది. నికోల్ ఫాల్టుమ్ (16 నాటౌట్), ఎల్లా హేవర్డ్ (4) ఆసీస్‌కు విన్నింగ్స్ రన్స్ అందించారు. 281 పరుగుల లక్ష్యాన్ని డిఫెండ్ చేసుకోవడంలో భారత బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. కెప్టెన్ రాధా యాదవ్ 8 మంది బౌలర్లు మార్చిమార్చి ప్రయోగించినా ఎలాంటి సానుకూల ఫలితం రాలేదు. సైమా ఠాకోర్ 2, జోషిత, తనుశ్రీ తలో వికెట్ తీశారు. అంతకుముందు యామీ ఎడ్గర్ (19-6-57-5) ఐదు వికెట్ల ప్రదర్శనతో, ప్రెస్ట్‌విడ్జ్ (13.4-2-47-3) మూడు వికెట్ల ప్రదర్శనతో చెలరేగడంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 286 పరుగులకే పరిమితమైంది. రాఘ్వి బిస్త్ (86) రెండో ఇన్నింగ్స్‌లోనూ భారత్‌ను ఆదుకుంది. షఫాలీ వర్మ (52) అర్ధ సెంచరీతో రాణించింది. తేజల్ (39), తనుశ్రీ (25), టైటాస్ సాధు (22 నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేశారు.



**శతక్కొట్టిన జింజర్**

లోయర్ ఆర్డర్ బ్యాటర్ సియన్నా జింజర్ (103) సెంచరీతో రాణించడంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ స్కోర్‌కు ధీటుగా బదులిచ్చింది. జింజర్‌కు నికోల్ ఫాల్టుమ్ (54), తహిల విల్సన్ (49) సహకరించారు. భారత బౌలర్లలో సైమా ఠాకోర్ 3, రాధా యాదవ్, మిన్ను మణి తలో 2 వికెట్లు పడగొట్టారు.

**ఆదుకున్న రాఘ్వి**

తొలి ఇన్నింగ్స్‌లో రాఘ్వి బిస్త్ (93), జోషిత (51) ఆదుకోవడంతో భారత్ 299 పరుగులు చేయగలిగింది. ఆసీస్ బౌలర్లలో బ్రౌన్, ప్రెస్ట్‌విడ్జ్ తలో 3 వికెట్లు తీశారు కాగా, భారత ఏ మహిళల జట్టు మల్టీ ఫార్మాట్ సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించింది. ఈ సిరీస్‌లో తొలుత టీ20 సిరీస్ జరగగా.. ఆసీస్ 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. అనంతరం భారత్ వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. తాజాగా ఏకైక అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో గెలిచి ఆసీస్ సిరీస్‌ను చేజిక్కించుకుంది.

## అఫ్ఘానిస్తాన్ జట్టు ప్రకటన.. కెప్టెన్‌గా రషీద్ ఖాన్

ఆసియాకప్-2025 కోసం 17 మంది సభ్యులతో కూడిన జట్టును అఫ్ఘానిస్తాన్ క్రికెట్ బోర్డు ఆదివారం ప్రకటించింది. ఈ జట్టుకు స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ నాయకత్వం వహించనున్నాడు. సెప్టెంబర్ 9న అబుదాబిలో జరిగే టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో హాంకాంగ్‌తో అఫ్ఘానిస్తాన్ తలపడనుంది. ఈ టోర్నీ ఆరంభానికి ముందు అఫ్గాన్ జట్టు.. యూఏఈ, పాకిస్తాన్‌తో ట్రై-సిరీస్ ఆడనుంది. ఆసియాకప్ సన్నాహకాల్లో భాగంగా ఈ ముక్కోణపు సిరీస్‌ను ప్లాన్ చేశారు. ఇంతకముందే ఆగస్టు 5న ఆసియాకప్ కోసం అఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు 22 మంది సభ్యుల ప్రాథమిక జట్టును ప్రకటించింది. ఇప్పుడు అందులో నుంచి 17 మంది పేర్లను ఏసీబీ ఖరారు చేసింది. రషీద్ ఖాన్ డిప్యూటీగా వికెట్ కీపర్ బ్యాటర్ రహ్మానుల్లా గుర్బాజ్ వ్యవహరించనున్నాడు. ఆసియాకప్ ఎంపికైన జట్టులో చాలా మంది ఆటగాళ్లు ట్రై-సిరీస్‌లో పాల్గొంటారని ఏసీబీ ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా ట్రై-సిరీస్ ఆగస్టు 29న ప్రారంభమై, సెప్టెంబర్ 7న ముగియనుంది.

**ఆసియాకప్-2025కు అఫ్గాన్ జట్టు ఇదే**

రషీద్ ఖాన్ (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, దర్విష్ రసూలీ, సెదిఖుల్లా అటల్, అజ్మతుల్లా ఒమర్జాయ్, కరీం జనత్, మహ్మద్ నబీ, గుల్బాదిన్ నాయబ్, షరాఫుద్దీన్ అష్రఫ్, మహ్మద్ ఇషాక్, ముజీబ్ ఉర్ రహమాన్, అల్లాహ్ గజన్ఫార్. నూర్ అహ్మద్, ఫారిక్ అహ్మద్ మాలిక్, నవీన్-ఉల్-హక్, ఫజల్హాక్ ఫరూకీ




రిజర్వ్ ఆటగాళ్లు: వఫివుల్లా తారఖాల్, నంగ్యాల్ ఖరోటే, అబ్దుల్లా అహ్మద్‌జాయ్

**ఆసియాకప్‌లో అఫ్గాన్ షెడ్యూల్**

అఫ్ఘానిస్తాన్ వర్సెస్ హాంకాంగ్- సెప్టెంబర్ 9 షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి
అఫ్ఘానిస్తాన్ వర్సెస్ బంగ్లాదేశ్ -సెప్టెంబర్ 16 షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి
అఫ్ఘానిస్తాన్ వర్సెస్ శ్రీలంక -సెప్టెంబర్ 18 షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి

స్పోర్ట్స్

### కుప్పకూలిన సౌతాఫ్రికా..
### చరిత్రలో రెండో
### అతి భారీ విజయం సాధించిన ఆస్ట్రేలియా




ఆస్ట్రేలియా జట్టు తమ వన్డే క్రికెట్ చరిత్రలో రెండో అతి భారీ విజయం సాధించింది. ఇవాళ (ఆగస్ట్ 24) సౌతాఫ్రికాతో జరిగిన నామమాత్రపు వన్డేలో 276 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పరుగుల పరంగా ఆసీస్‌కు అతి భారీ విజయం నెదర్లాండ్స్‌పై (2023 వన్డే వరల్డ్‌కప్‌లో 309 పరుగుల తేడాతో) దక్కింది. యాదృచ్ఛికంగా ఈ మ్యాచ్‌లో ఆసీస్ చేసిన స్కోర్ కూడా వారి వన్డే క్రికెట్ చరిత్రలో రెండో అతి భారీ స్కోర్‌గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 431 పరుగులు చేసింది. వన్డేల్లో ఆసీస్ తమ అతి భారీ స్కోర్‌ను కూడా సౌతాఫ్రికాపైనే చేసింది. 2006లో జోహనెస్‌బర్గ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆసీస్ 4 వికెట్ల నష్టానికి 434 పరుగులు చేసింది. సౌతాఫ్రికా విషయానికొస్తే.. ఆ జట్టుకు పరుగుల పరంగా వన్డేల్లో ఇదే అతి భారీ పరాజయంగా నిలిచింది. దీనికి ముందు 2023 వరల్డ్‌కప్‌లో భారత్ చేతిలో ఎదురైన 243 పరుగుల పరాజయం వారికి వన్డేల్లో అతి భారీ పరాజయంగా ఉండింది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 432 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ 24.5 ఓవర్లలో 155 పరుగులకే కుప్పకూలింది. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ కూపర్ కన్నోలీ (5/22) అద్భుత ప్రదర్శనతో చెలరేగి సౌతాఫ్రికా పతనాన్ని శాశించాడు. మ్యాచ్ పూర్తి వివరాల్లోకి వెళితే.. 3 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన చివరి వన్డేలో ఆసీస్ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసింది. ట్రవిస్ హెడ్ (142), మిచెల్ మార్ష్ (100), గ్రీన్ (118 నాటౌట్) సెంచరీలతో కదంతొక్కడంతో నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 431 పరుగులు చేసింది. ఆసీస్ ఇ?న్నింగ్స్‌లో అలెక్స్ క్యారీ (50 నాటౌట్) అర్ధ సెంచరీతో రాణించాడు. అనంతరం? కష్టసాధ్యమైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సౌతాఫ్రికా.. కూపర్ కన్నోలీ (6-0-22-5), జేవియర్ బార్ట్‌లెట్ (6-0-45-2), సీన్ అబాట్ (4-0-27-2), ఆడమ్ జంపా (4.5-1-31-1) ధాటికి 155 పరుగులకే ఆలౌటైంది. సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో డెవాల్డ్ బ్రెవిస్ (49) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ గెలుపుతో ఆసీస్ ఇదివరకే కోల్పోయిన సిరీస్‌లో సౌతాఫ్రికా ఆధిక్యాన్ని 1-2కు తగ్గించింది. తొలి రెండు వన్డేల్లో సౌతాఫ్రికా గెలుపొందిన విషయం తెలిసిందే. కాగా, వన్డే సిరీస్‌కు ముందు ఇరు జట్ల మధ్య జరిగిన 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆసీస్ 1-2 తేడాతో కైవసం చేసుకుంది.

# ‘మహావతార్ నరసింహ’ బ్లాక్‌బస్టర్ ట్రైలర్ చూశారా?



‘మహావతార్ నరసింహ’ సినిమా విడుదలై నెల కావస్తుంది. అయినప్పటికీ బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తుంది. ఇప్పటికే అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన ఇండియన్ యానిమేషన్ మూవీగా రికార్డ్ క్రియేట్ చేసింది. ఇప్పటి వరకు ఏకంగా రూ. 280 కోట్లకు పైగానే కలెక్షన్స్ రాబట్టింది. మూవీ భారీ విజయం అందుకోవడంతో తాజాగా మేకర్స్ కొత్త ట్రైలర్‌ను విడుదల చేశారు. అశ్విన్ కుమార్ దర్శకత్వంలో హెూంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధవాన్, కుశల్ దేశాయ్, చైతన్య దేశాయ్ సంయుక్తంగా ‘మహావతార్ నరసింహ’ యానిమేటెడ్ చిత్రాన్ని తెరకెక్కించారు. జులై 25న విడుదలైన ఈ చిత్రం మొదటి రోజు నుంచి అద్భుతమైన స్పందన రావడంతో ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్ నిండిపోయాయి. ఇప్పటికి కూడా కొన్ని చోట్ల విజయవంతంగా రన్ అవుతుంది.




## విశాల్ 35వ సినిమా ‘మకుటం’ టీజర్ రిలీజ్

ఇటీవల మదగదరాజ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్ అందుకున్న నటుడు విశాల్ మరో కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన కెరీర్‌లో 35వ చిత్రంగా రాబోతున్న ఈ చిత్రానికి ‘మకుటం’ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను మేకర్స్ ఖరారు చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆదివారం ఒక ఆసక్తికరమైన టీజర్‌ను విడుదల చేసింది. ఈ సినిమాకు రవి అరసు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో విశాల్‌ను ఒక శక్తివంతమైన పాత్రలో చూపించారు. యాక్షన్ సన్నివేశాలు, గ్రాఫిక్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ చిత్రంలో విశాల్ సరసన దుషారా విజయన్ హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సూపర్ గుడ్ ఫిల్మ్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. వారి బ్యానర్‌లో ఇది 99వ చిత్రం.

## సరికొత్త అందాలతో మెరిసిన ఖుషి కపూర్



## యంగ్ హీరోయిన్ ప్రేమలో ‘అర్జున్ దాస్’ !

కోలీవుడ్ నటుడు అర్జున్ దాస్ ప్రేమలో పడ్డాడు. ఈమేరకు తమిళ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఖైదీ సినిమాలో విలన్‌గా నటించిన అర్జున్ దాస్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా దగ్గరయ్యాడు. ప్రస్తుతం ఓజీ సినిమాలో ఆయన కీలక పాత్రలో కనిపించనున్నారు. అయితే, ఒక యంగ్ హీరోయిన్‌తో అర్జున్ దాస్ ప్రేమలో ఉన్నారని నెట్టింట వైరల్ అవుతుంది. 2017లో వచ్చిన ‘ఆక్సిజన్’ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన అర్జున్ దాస్.. మాస్టర్, విక్రమ్ చిత్రాలతో పాపులారిటీ తెచ్చుకున్నారు. అయితే, యంగ్ హీరోయిన్ ఐశ్వర్య లక్ష్మీతో ప్రేమలో ఉన్నట్లు కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. వారిద్దరూ కలిసి ఒక వెబ్ సిరీస్ కోసం పనిచేస్తుండగా ఈ ప్రచారం జరుగుతుంది. కానీ, అర్జున్ దాస్ ఖండించారు. ఆపై ఐశ్వర్య లక్ష్మి కూడా తామిద్దరం మంచి స్నేహితులమంటూ వివరణ ఇచ్చారు. అయినప్పటికీ ప్రచారం మాత్రం ఆగడం లేదు. కొందరు మాత్రం నిప్పు లేనిదే పొగ రాదంటూనే వారి ప్రేమ నిజమేనంటూ చెప్పుకొస్తున్నారు. సరైన సమయం చూసి ప్రేమ గురించి అందరికీ తెలుపుతారంటూ పేర్కొంటున్నారు. బ్యాంకు ఉద్యోగిగా, రేడియో జాకీగా అర్జున్ దాస్ పనిచేయగా.. ఐశ్వర్య లక్ష్మి వైద్య విద్య పూర్తి చేశారు. ఐశ్వర్య లక్ష్మి తెలుగులో సత్యదేవ్‌తో గాడ్సే మూవీలో నటించారు. ప్రస్తుతం ‘సంబరాల ఏటి గట్టు’లో సాయిధరమ్ తేజ్‌తో నటిస్తున్నారు. మట్టి కుస్తీ, కింగ్ ఆఫ్ కొత్త,పొన్నియిన్ సెల్వన్,థగ్ లైఫ్ వంటి భారీ చిత్రాల్లో ఆమె మెప్పించారు. కేరళలోని తిరువనంతపురంలో జన్మించిన ఈ బ్యూటీ తమిళ ఇండస్ట్రీలో చాలా సినిమాలు చేశారు.





Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharareKhadaily@gmail.com